Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 250, | పేజిలు : 08, | వెల రూ. 4 రూ/ | బుధవారం 08- 04 - 2026

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,




అధికారం అంటే గొప్ప బాధ్యత: మల్లు భట్టి

**విలేఖరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309

## వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రెడీ, భాష కూడా ఈజీగా నేర్చుకుంటాను

- అమెరికా అధ్యక్షుడిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత, వెనిజులా అధ్యక్ష పదవికి పోటీ చేయడాన్ని పరిశీలిస్తానని ఆయన అన్నారు.



పశ్చిమ ఆసియాలో యుద్ధం క్లైమాక్సు చేరుకుంటున్న సమయంలో మిగతా 2లో

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ.

- పశ్చిమాసియాలో యుద్ధం మొదలై ఐదు వారాలు గడుస్తున్నా.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ ఆచూకీపై వీడని ఉత్కంఠ కొనసాగుతోంది



పశ్చిమాసియాలో యుద్ధం మొదలై ఐదు వారాలు గడుస్తున్నా.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ ఆచూకీపై వీడని ఉత్కంఠ కొనసాగుతోంది.ఫిబ్రవరి 28వ తేదీన మిగతా 2లో

## యుద్ధంలోకి మమ్మల్ని లాగలేరు

- హార్ముజ్‌ను తెరవడానికి త్వరలో అంతర్జాతీయ సదస్సు
- బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ప్రకటన



లండన్: ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధంలోకి తమను ఎవరూ లాగలేరని బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తేల్చిచెప్పారు. ఈ యుద్ధంలో తాము పాల్గొనే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. మిగతా 2లో

## సీమ నడిబొడ్డున టిప్పు సుల్తాన్ పేరా ?



- కడప నగరంలో ఒక సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టాలని జరుగుతున్న ప్రయత్నం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.
- భారత చరిత్రలో వివాదాస్పద వ్యక్తిగా నిలిచిన టిప్పు సుల్తాన్, ముఖ్యంగా హిందూ సమాజంపై చేసిన దాడులు, బలవంతపు మార్పిడులు వంటి అంశాల నేపథ్యంలో, ఆయన పేరును ప్రజా ప్రదేశాలకు ఇవ్వడం సరైనది కాదన్నారు.
- ఇదే తరహా ప్రయత్నం గతంలో ప్రొద్దుటూరులో జరిగినప్పుడు, స్థానిక హిందూ సమాజంతో కలిసి దాన్ని గట్టిగా వ్యతిరేకించి ఆపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం

కడప నగరంలో ఒక సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టాలని జరుగుతున్న ప్రయత్నం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మిగతా 2లో

ఏపీకి పెట్టుబడుల ప్రవాహం... రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు

# ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్

- ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.
- రాష్ట్రంలో వివిధ రంగాల్లో భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ, రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదముద్ర వేసింది.
- ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.
- మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 16వ ఎస్ఐపీబీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.
- ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, కె. అచ్చెన్నాయుడు, పి. నారాయణ, కందుల దుర్గేశ్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
- పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో ఈ కొత్త పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

**ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి**


**రూ.39,436 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

**సౌర విద్యుత్ హబ్‌గా రాయలసీమ**

**వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగం**

**పారిశ్రామిక భద్రతకు పెద్దపీట**

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ, రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 16వ ఎస్ఐపీబీ మిగతా 2లో



## ఆరోగ్యశ్రీ బకాయిలు తక్షణం విడుదల చేయాలి



- 'ఆశ' ప్రతినిధులను ప్రభుత్వం చర్చలకు పిలవాలి
- ఎమర్జెన్సీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వంలో చలనం లేదు
- వైద్యం అందక రోగుల ప్రాణాలు పోతున్నా పట్టని ప్రభుత్వం
- కూటమి పాలనలో ఆరోగ్యశ్రీ చరిత్రలో చీకటి అధ్యాయం
- రెండేళ్లలో రెండుసార్లు ఆగిపోయినా సీఎం తీరు మారలేదు

ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశ) ప్రతినిధులను ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి డిమాండ్లు నెరవేర్చడంతో పాటు, ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులను తక్షణం విడుదల మిగతా 2లో

## దళిత విద్యార్థినిపై హత్యాయత్నం కేసు పెట్టడం దారుణం

**అణుశక్తి సైంటిస్టులకు వైఎస్ జగన్ అభినందనలు**

- దళిత విద్యార్థినిపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.
- కూటమి ప్రభుత్వంలో వేధింపులకు గురైన నర్సింగ్ విద్యార్థిని సుప్రియ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు



దళిత విద్యార్థినిపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మిగతా 2లో

## ఈసారి పాక్ ఎన్ని ముక్కలు అయితదో ఆ దేవుడికే తెలియాలి



బెంగాల్‌పై కన్నేస్తే పాక్ ఎన్ని ముక్కలవుతోందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

భవిష్యత్‌లో భారత్‌తో యుద్ధం వస్తే ఈసారి కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్తాన్ డిఫెన్స్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

భవిష్యత్‌లో భారత్‌తో యుద్ధం వస్తే ఈసారి కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్తాన్ డిఫెన్స్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా మిగతా 2లో

## ఫ్యాక్షన్ బెదిరింపులకు భయపడే వ్యక్తి రాధాకృష్ణ కాదు

**అమరావతి కల సాకారం.. రాష్ట్రపతి ఆమోదం పై లోకేశ్ భావోద్వేగ ట్వీట్**

- 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది.
- మంగళవారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు.
- ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు.



'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. మంగళవారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు మిగతా 2లో

## రాజధాని పేరుతో ప్రాంతీయ విద్వేషాలకు చంద్రబాబు ఆజ్యం



- చంద్రబాబు పంతం రాష్ట్రంలో అయిదు కోట్ల ప్రజలకు శాపం
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సమానంగా అభివృద్ధి ఫలాలు
- కానీ సీఎం చంద్రబాబు ఏకపక్ష వైఖరి. పక్షపాత ధోరణి

రాజధాని పేరుతో సీఎం చంద్రబాబు ప్రాంతీయ విద్వేషాలకు ఆజ్యం పోస్తున్నారని, ఆయన పంతం రాష్ట్రంలో అయిదు కోట్ల ప్రజలకు శాపంలా మారిందని మాజీ మంత్రి మిగతా 2లో

జల సంరక్షణకు

# కట్టుబడి పని చేద్దాం

- జల్ జీవన్ మిషన్ 2.0లో జల సంరక్షణకు ప్రాధాన్యం
- గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' వర్క్ షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్
- 'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి.
- సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యలు నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరిలో వెల్లివిరియాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు.
- భూమి మీద మనిషికి అవసరం అయ్యే నీటి శాతం చాలా తక్కువగా ఉంది.. దాన్ని జాగ్రత్తగా కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి**

**100 రోజుల స్పెషల్ డ్రైవ్ కు శ్రీకారం**

**భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి**



'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి. సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యలు నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరిలో వెల్లివిరియాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. మిగతా 2లో

## నీటి సంరక్షణకు 'జలధార' ఉద్యమం




- రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల కార్యాచరణ
- కాలువలు, చెరువుల్లో పూడికతీతలు, మరమ్మతులు
- ప్రతి ఎకరాకూ నీరందిస్తాం
- నీటి బొట్టుతో సంపద సృష్టి.. ఇదే చంద్రబాబు లక్ష్యం

నీటితోనే సంపద సృష్టించొచ్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని, అందుకనే ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీత, మరమ్మతులు, మిగతా 2లో

యువతరం న్యూస్ The Voice of youth

బుధవారం 08-04-2026

## నాయకల్ గ్రామంలో శ్రీ సుంకులమ్మ దేవర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : కల్లూరు మండలం నాయకల్ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న శ్రీ సుంకులమ్మ దేవర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నాయకులు, వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాలలో ఉన్నవారు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా.






కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 యువతరం న్యూస్ :ఆర్టిసి డ్రైవర్లకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం. ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో కర్నూలు ఎపిఎస్ ఆర్టీసి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల లో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ్ సింహ హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ను విడుదల చేశారు. డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని , సమిష్టి కృషి తో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఆర్టీసి డ్రైవర్ల చే ప్రతిజ్ఞ చేయించారు. అనుమానాస్పద పార్సిల్స్ లేదా వ్యక్తులపై వెంటనే 1972 కు సమాచారం అందించాలన్నారు. యువతను డ్రగ్స్ నుండి దూరంగా ఉంచేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాలకు చెందిన సుమారు 134 మంది సీనియర్ డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా, ఎపిఎస్ఆర్టిసి ట్రైనింగ్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07. యువతరం న్యూస్ : నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం నిర్వహణ, వీబీ జీ రామ్ జీ పథకం అమలు గురించి ఇరిగేషన్, డ్వామా శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, వీబీ జీ రామ్ జీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి నిల్వలను పెంపొందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి సమర్థ వినియోగం, కొత్త కుంటలు, చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులను గుర్తించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనుల గుర్తింపుపై ఇరిగేషన్, డ్వామా అధికారులతో చర్చించారు.వీబీ జీ రామ్ జీ పథకం పకడ్బందీ గా అమలు చేయాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. వేసవిలో కూలీలకు అత్యధికంగా పనులు కల్పించాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.





## జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల స్థాపన త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 యువతరం న్యూస్ : జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల స్థాపన త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశ్రమల యాజమానులకు సూచించారు. మంగళవారం జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల పురోగతి పై సంబంధిత యాజమాన్యాలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు సంబంధించి పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, ఎప్పటి లోపు పూర్తి చేస్తారని పరిశ్రమల యాజమానులను ఆరా తీశారు.. పనుల్లో పురోగతి ఉందని, అధికారులు సహాయ సహకారాలు బాగా అందిస్తున్నారని, త్వరితగతిన పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కు వివరించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జవహర్ బాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశ్రమల యాజమానులు పాల్గొన్నారు.

# గర్భవతులు బాలింతలు చంటి బిడ్డలను ఎండవేడిమి వాతావరణ పరిస్థితుల నుండి జాగ్రత్తగా చూసుకోవాలి



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : గర్భవతులు బాలింతలు చంటి బిడ్డలను ఎండవేడిమి & వాతావరణ పరిస్థితుల నుండి జాగ్రత్తగా చూసుకోవాలని అడిషనల్ డీఎంఈలు, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పిటల్ సూపర్డెంట్ లు డాక్టర్ కే చిట్టి నరసమ్మ, డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీ యందు కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఆర్ట్ కాంపిటీషన్, క్విజ్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనకు ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలంలో చంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తగినంత నీరు త్రాగడం, సూర్యరశ్మి నుంచి రక్షణ తీసుకోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అదేవిధంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కాలేజీ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఆరోగ్య సందేశాలను ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత -- ఆరోగ్యానికి పునాది" నిరోధమే ఉత్తమ చికిత్స" వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సిందియా శుభప్రద, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పుష్పలత డాక్టర్ ప్రవీణ డాక్టర్ వైష్ణవి డిసి హెచ్ఎస్ డా. స్వర్ణకుమారి, లెక్చరర్ సురేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు పీజీలు యూజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యం కోసం ఏకమవుదాంవిజ్ఞానశాస్త్రానికి మద్దతుగా నిలుద్దాం

సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్.









కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజలను విజ్ఞానశాస్త్రానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. "ఆరోగ్యం కోసం ఏకమవుదాం. విజ్ఞానశాస్త్రానికి మద్దతుగా నిలుద్దాం" అనే ఇతివృత్తంతో, ఈ సంవత్సరం ప్రజలందరు జంతువులు, మొక్కలు మరియు భూగోళం యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో శాస్త్రీయ సహకారానికిన్న శక్తిని చాటిచెప్పలాన్నారు. రక్తదానం, అవయవదానం లపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంపొందించి ప్రజలను చైతన్యవంతులను చేయవలెనని కోరారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.మంజుల మాట్లాడుతూ ఆరోగ్యం మనకు అత్యంత ముఖ్యమైన విషయం అని నేడు చాలా మంది ప్రజలు జీవనశైలి, రకరకాల వ్యాధులు మరియు వాతావరణ మార్పులకు సంబంధించిన ఆరోగ్య సమస్యల కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని . ప్రజలు తమ స్వీయ సంరక్షణ పద్ధతులను మరియు ఇతరుల సంరక్షణ పట్ల వారి విధానాలను మూల్యాంకనం చేసుకోవడానికి సహాయపడటానికే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులకు వక్తృత్వ,వ్యాసరచన, పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులు మరియు సెట్కూరు సిబ్బంది వారు కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారిణి వైదూర్యం మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి శ్రీదేవి సెట్కూరు సిబ్బంది శ్యామల, నిదీష్, శ్రీనివాస సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

## " ప్రపంచ ఆరోగ్య దినోత్సవంసందర్భంగా ఉచిత మెగా మెడికల్ క్యాంప్ "










కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 యువతరం న్యూస్ :మంగళవారం కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కామేశ్వర ప్రసాద్ మరియు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. మహేశ్వర్ రెడ్డి ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సదన్, కర్నూలు నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి హాజరయ్యారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ మరియు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే కోర్టులో పని చేసే న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది ఉద్యోగరీత్యా అనేక ఒత్తిడిలకు లోను అవుతారని వారు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనంతరం కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ శాస్త్రీయ ఆధారాలు విశ్వసించాలని సైన్స్ కు అండగా నిలవాలని పిలుపునిస్తూ 7 ఏప్రిల్ 2026న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడు తుందని తెలిపారు. ఈ ఏడాది "ఆరోగ్యం కోసం ఐక్యంగా -సైన్స్ కు అండగా" అనే థీమ్ తో ప్రచారాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ ముసాహిద్ చౌదరి మరియు డాక్టర్ కె.సాత్విక మరియు వారి సిబ్బంది, మెడికవర్ హాస్పిటల్ నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్స్ సరయు రెడ్డి, ఈ యన్ టి డాక్టర్ శశికిరణ్, ఆర్తో డాక్టర్ మంజునాథ్, చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ యస్.లక్ష్మి, ఏరియా జనరల్ మేనేజర్ ఖాదర్ బాషా, క్యాంప్ ఇన్చార్జి రంగారెడ్డి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో 400 కి పైగా సిబ్బందికి ఉచిత వైద్యన్ని అందించారు. ఈ సదస్సులో షుగరు మరియు బిపి,డెంటల్ పరీక్షలు, గుండెకు సంబంధించిన ఈసీజీ, టు డి ఈకో టెస్టులు,సంపూర్ణ రక్త పరీక్షలు మొదలగునవి ఉచితంగా నిర్వహించారు.

## పోలీసు శాఖ సర్వీసులోని ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుల్స్ కు సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతికి ఎంపిక పరీక్షలు









పోలీసు శిక్షణ కేంద్రంలో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన...

కర్నూలు ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్.

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 యువతరం న్యూస్: కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్ ఆధ్వర్యంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పర్యవేక్షణలో కర్నూలు జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతి ఎంపిక పరీక్షలను కర్నూలు ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ మంగళవారం పరిశీలించారు. రాయలసీమ జోన్ పరిధిలోని ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుల్స్ మొత్తం 72 మంది ఈ ఎస్సై పదోన్నతి పరీక్షలకు హాజరైనారు.

**ఇండోర్ పరీక్షలు ...**

పేపర్ 1 - ఎగ్జామ్ లో - ఐ.పి.సి(భారతీయ శిక్షాస్మృతి), నేరప్రక్రియ కోడ్ (సి.ఆర్.పిసి) భారతీయ సాక్ష్యాధారాల చట్టం, ప్రత్యేక స్థానిక చట్టాలు, పేపర్ 2 - ఎగ్జామ్ లో - పోలీసు విధానం, విచారణ న్యాయం, వైద్య విషయాలు, నేర వైజ్ఞానిక శాస్త్రం, వేలు ముద్ర, పాద ముద్రలు, శాస్త్రీయ సహాయం, నేరాలను నిరోధించడం , గుర్తించడం వంటి తదితర విభాగాలపై పరీక్షలు నిర్వహించారు. ఏప్రిల్ 8 వ తేది బుధవారం ఔట్ డోర్ పరీక్షలు నిర్వహిస్తారు. డ్రిల్లు, ఆయుధాల పై పరిజ్ఞానం , నేర స్థల పరిశీలన, మౌఖిక పరీక్ష(ఓరల్ టెస్ట్) తదితర అంశాలపై పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షల నిర్వహణకు డిటిసి ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా, డిటిసి వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఆయా పరీక్షలలో ప్రతిభ కనబరచిన వారికి సబ్ ఇన్ స్పెక్టర్ లుగా పదోన్నతులు కల్పిస్తారు. ఈ పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ / డిటిసి ప్రిన్సిపాల్ శ్రీ హుస్సేన్ పీరా , కర్నూలు డిటిసి డిఎస్పీ / వైస్ ప్రిన్సిపాల్ దుర్గప్రసాద్ , డిఎస్పీ లు శ్రీనివాసులు, బాల స్వామి రెడ్డి , సూర్యనారాయణ రెడ్డి, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నందిని, కర్నూలు రేంజ్ డిఐజి మేనేజర్ రత్నప్రకాష్, సిఐలు, ఎస్సై లు, డిఐజి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు పేటలో నాటు సారా తయారీ మరియు విక్రయాలపై ప్రత్యేక దాడులు.

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. చంద్రహాస్.







కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, కర్నూలు ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్ మరియు సిబ్బంది మరియు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు సబ్-ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది. నేడు బంగారుపేట పరిధిలో నాటు సారా తయారీ, నిల్వ మరియు విక్రయాలపై ప్రత్యేక దాడులు నిర్వహించబడినవి. నాటు సారా ను పూర్తిగా నిర్మూలించేందుకు ముందస్తు చర్యగా బంగారుపేటలో ఒక అవుట్పోస్ట్ (ఔటపోస్ట్ ) ఏర్పాటు చేయడమైనది .అదేవిధంగా, బంగారుపేట మరియు తాండాలలో ని ప్రాంతంలో నిరంతరంగా నిఘా (విజిలెన్స్ ) పెంచి పర్యవేక్షణ కొనసాగించబడుతుంది. ఇకముందు కూడా ఈ ప్రాంతాలలో నిరంతర దాడులు (కంటిన్యూయస్ రైడ్స్ ) నిర్వహించబడతాయి. బంగారుపేట మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నాటు సారా వల్ల కలిగే హానిపై అవగాహన కల్పించేందుకు ఇంతకముందు నిర్వహించిన విధముగానే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు (అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ) కూడా నిర్వహించబడతాయి. ప్రజలు నాటు సారా తయారీ, రవాణా లేదా విక్రయాలపై ఎటువంటి సమాచారం ఉన్నా సమీప అధికారులకు తెలియజేయవలసిందిగా కోరడమైనది. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు మరియు సబ్-ఇన్స్పెక్టర్లు కే.నవీన్ బాబు, ఇంద్రకిరణ్ తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపినారు.

# మత్తుకు కాదు మానసిక బలం కోసం ముందుకు యువతకు మార్గదర్శకం”







యువతరం న్యూస్ ప్రతినిధి సూర్యనారాయణ సందేశం : నేటి సమాజంలో యువత మార్పుకు ప్రతీకగా నిలవాల్సిన సమయంలో... కొంతమంది మద్యం వంటి చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. అయితే ఇదే పరిస్థితిని అవకాశంగా మార్చుకొని, జీవితాన్ని సరిదిద్దుకోవాలనే అవగాహన కూడా యువతలో పెరుగుతోంది అనేది సానుకూల పరిణామం. మద్యం తాత్కాలిక ఆనందాన్ని ఇస్తుందే తప్ప... శాశ్వతంగా సమస్యలను మాత్రమే మిగులుస్తుందని గుర్తించాల్సిన అవసరం ఉంది. కుటుంబాల ఆశలు, తల్లిదండ్రుల కష్టాలు, వారి కన్నీళ్లు... ఇవన్నీ మన జీవితానికి దారిదీపాలు కావాలి గానీ, నిర్లక్ష్యం చేయదగినవి కావు. ఈ సందర్భంలో యువతరం న్యూస్ ప్రతినిధి సూర్యనారాయణ మాట్లాడుతూ “యువత ఒక తప్పు అడుగు వేస్తే... అది కేవలం వారి జీవితానికే కాదు, కుటుంబానికి, సమాజానికీ ప్రభావం చూపుతుంది. కానీ అదే యువత ఒక మంచి నిర్ణయం తీసుకుంటే... అది సమాజాన్ని మార్చే శక్తిగా మారుతుంది. మద్యం మాయాజాలం నుండి బయటపడాలి. మన లక్ష్యాలపై దృష్టి పెట్టాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలి” అని పేర్కొన్నారు. యువతలో మార్పు కోసం సూచనలు చేస్తూ మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవాలి సమయాన్ని క్రీడలు, చదువు, నైపుణ్యాల అభివృద్ధికి వినియోగించాలి ఒత్తిడిని ఎదుర్కొనే సానుకూల మార్గాలను ఎంచుకోవాలి కుటుంబంతో సమయం గడపడం ద్వారా బలమైన బంధాలను పెంపొందించాలి యువత మారితే సమాజం మారుతుంది. మన నిర్ణయాలు మన భవిష్యత్తును నిర్మిస్తాయి. “మత్తును కాదు... మనస్సును గెలుచుకుందాం ఆరోగ్యకరమైన జీవితానికి అడుగులు వేయండి”

# వేసవి సెలవుల్లో విద్యార్థులు, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ విజ్ఞప్తి



ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 07యువతరం న్యూస్ : పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులు, చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ కోరారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన జలాశయాల వద్దకు వెళ్లకుండా చూడటం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు కీలక సూచనలు జారీ చేశారు పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి లేదా స్నానాల కోసం సమీపంలోని చెరువులు, బావులు, కాలువలు, సముద్ర తీరం, నీటి కుంటల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది. నీటి లోతు తెలియక, ప్రవాహ వేగానికి లోనై ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే ముప్పు ఉంది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా అటువైపు వెళ్లనివ్వకూడదు. పిల్లలు ఇంటి వద్ద ఉన్న సమయంలో వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉంటున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో పిల్లలు బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండేలా జాగ్రత్త పడాలి.నీటి ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను, గతంలో జరిగిన విషాద సంఘటనలను పిల్లలకు వివరించి వారిలో అవగాహన పెంపొందించాలి. సరదా ప్రాణాంతకం కాకూడదని వారికి తెలియజేయాలి.సెలవుల్లో పిల్లలను ఆటపాటలు, కథల పుస్తకాలు చదవడం లేదా వేసవి శిక్షణ శిబిరాల వైపు మళ్లించడం ద్వారా వారి సమయాన్ని సురక్షితంగా, ఉపయోగకరంగా మార్చవచ్చు.జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు, స్థానికులు అలల ఉధృతిని గమనించాలి. హెచ్చరిక బోర్డులు ఉన్న చోట నీటిలోకి దిగడం ప్రాణాంతకమని గుర్తించాలి.”పిల్లల భవిష్యత్తు, వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యత. వేసవి సెలవుల్లో ఏ ఒక్క కుటుంబంలోనూ విషాదం చోటుచేసుకోకూడదన్నదే మా ఉద్దేశ్యం.జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది, ప్రజలు కూడా సహకరించాలి” అని ఎస్పీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవిస్తే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరడమైనది.

# రైతుల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు ప్రకంపనలు







## రూ.700 కోట్ల ప్రచారం ఖర్చుతో రెండు మెడికల్ కాలేజీల నిర్మించవచ్చు

## పాస్ బుక్ ల పంపిణీ

## కార్యక్రమంలో గంటా విమర్శలు

ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో హద్దులు సహా మొత్తం భూమి వివరాలు తెలిపే పాస్ బుక్ ను రాజముద్రతో ప్రభుత్వం అందిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం మామిడిలోవ పంచాయతీలో మంగళవారం నవీకరించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఆయన రైతులకు పంపిణీ చేశారు. పొరపాట్లు లేని పాస్ పుస్తకాలను ఆయా భూ యజమానులకు ప్రతి నెల అందిస్తున్నామన్నారు. వైసీపీ హయంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిందని పేర్కొన్నారు. పట్టాదార్ పాస్ బుక్ లు, సర్వే రాళ్ల పై ఫోటోల కోసం జగన్మోహన్ రెడ్డి రూ. 700 కోట్ల వృధా ఖర్చు చేశారని, ఆ సొమ్ముతో 2 మెడికల్ కాలేజీలు, 10 హైస్కూల్స్ నిర్మించవచ్చని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూమి పత్రాలంటే రైతులకు సెంటిమెంట్ అని, జగన్ వారి భావోద్వేగాలతో పరిహాసమాడారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని, ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అనుభవజ్ఞుడైన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల ఆలస్యం కాకుండా జీతాలివ్వడం సహా రూ. వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని వెల్లడించారు. బోని, ముచ్చర్ల, శిర్లపాలెం తదితర గ్రామాల్లో ఇనాం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మార్వో ఎస్.సూరిబాబు, ఎంపీడీఓ జానకి, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాతాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, బలిరెడ్డి మల్లికార్జునరావు, కంటుభుక్త రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, లొడగల వెంకట్రావు, కాకర రమణ, కర్రి శ్రీనివాస్, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల రెగ్యులరైజేషన్ పై హకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ




ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : దశాబ్దాలుగా తాత్కాలిక ప్రతిపదికపై తక్కువ వేతనాలతో ఉద్యోగులతో పని చేయించుకోవడం శ్రమ దోపిడీ అని, తెలుగు గంగ, ప్రాజెక్టు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునివ్వడాన్ని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ హర్షం వ్యక్తం చేశారు. తాత్కాలిక ప్రాతిపదికపై రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేయించుకుంటూ తక్కువ వేతనాలు ఇవ్వడంపై హైకోర్టు ఘాటుగా స్పందించిన నేపథ్యంలో గతంలో సమాన పనులకు సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ నేటికీ ఎక్కడ అమ్ములు నోచుకోలేదని . అత్యున్నత న్యాయస్థానం తీర్పులను. చట్టాలను అమలు చేయాల్సిన పాలకులు ప్రభుత్వం కార్మిక ఉద్యోగులు శ్రమను గుర్తించకుండా . ప్రభుత్వా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు ఉన్నారుఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వివిధ తాత్కాలిక ఉద్యోగులైన మూడు లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, జీవీఎంసీ విఎంఆర్డిఏ.ఆర్టిసీ, మెడికల్, హార్టికల్. అగ్రికల్చర్. పంచాయతీ రాజ్. గిరిజన కార్పొరేషన్. టూరిజం. దేవాదాయ,వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ లో, ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న లక్ష మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, దాదాపు 40 వేల మంది ఎన్ఎంఆర్, కంటింజెంట్, పార్టైమ్ కంటింజెంట్, డైలీవేజ్, హాస్టల్ డైలీవేజ్ తదితర తాత్కాలిక ఉద్యోగులందర్నీ వెంటనే రెగ్యులర్ చేయాలని, రెగ్యులరైజేషన్లోగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు . గౌరవ వేతనం తదితర పేర్లతో అంగన్వాడీలను, ఆశాలను, మధ్యాహ్నభోజన పథకశీ 108. 104. . కార్మికులను, వెలుగులో విఓఏ లతో, మెప్మాలో ఆర్పీలతో, గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్,ను నామమాత్రపు వేతనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి పని చేయించుకుంటోంది. వీరందర్నీ కూడా రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తున్నది




# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నాయకుల చేరికలతో జోష్

విజయనగరం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : విజయనగరం బీజేపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు పెనుమత్స విష్ణు కుమార్ రాజు హాజరై పార్టీ కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గంట్యాడ మండలానికి చెందిన నేతలు దేవుడు బాబు, రవి వర్మ బీజేపీలో చేరారు. కొత్తగా చేరిన ఈ ఇద్దరు నాయకులకు పార్టీ కండువా కప్పి, ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ముఖ్య అతిథి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తల ఉత్సాహంతో విజయవంతంగా సాగింది.

# ట్రైనీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లకు కల్లు దుకాణాల లైసెన్సుల మంజూరు మరియు కల్లు పరిపాలనా విధానాలు గురించి శిక్షణ



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 యువతరం న్యూస్ : కర్నూలు డి.పి.ఈ.ఓ. మచ్చా సుధీర్ బాబు కర్నూలు జిల్లాకు కేటాయించబడ్డ ట్రెయినీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లకు మద్దికేర మండలంలోని సుబ్బరాయన పల్లె ఈత వనం నందు కల్లు పరిపాలన విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా కళ్ళు దుకాణాల లైసెన్సులలోని రకాలు, లైసెన్సుదారులకు ఈత వనంలోని చెట్ల కేటాయింపు, వాటి నుండి కల్లు సేకరించి విధానము, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఈత వనం సంరక్షణకు తీసుకోవలసిన చర్యలు, కొత్త లైసెన్సులు జారీ చేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కళ్ళు దుకాణాల లైసెన్స్ రెన్యువల్ విధానము, మొదలగు వాటి గురించి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా శిక్షణ అభ్యర్థులకు ఈత చెట్లు గీయు విధానం గూర్చి కల్లు దుకాణాల లైసెన్సుదారుల చేత ఆచరణాత్మకంగా చూపించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, సీఐలు చంద్రహాస్ రాజేంద్రప్రసాద్ మరియు స్వర్ణలత సబ్ ఇన్స్పెక్టర్లు రెహనా మరియు రాజేష్ లు మరియు జిల్లాకు కేటాయించబడ్డ ఏడు మంది శిక్షణ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ తోనే కుమ్మరులకు రాజకీయ సామాజిక గుర్తింపు ఏపీ శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్



(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్) : నంద్యాల ఎంపి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలోని కుమ్మరులకు రాబోయే స్టానిక సంస్థల ఎన్నికలలో తగిన రాజకీయ ప్రదాన్యత కల్పిశీచాలని మరియు కుల అభివృద్ధికి తోడ్పాటు అందజేయాలని తెలియజేశారు. అందుకు ఎంపి శబరి సానుకులంగా స్పందిస్తు.యువత రాజకీయాలలోకి రావాలని వారికి తగిన ప్రదాన్యత ఉంటుందని కుమ్మరుల కుల వృత్తిని ఆదుకోవడానికి ఆదరణ 3.0 కింద ఎలక్ట్రానిక్ పరికరాలు 50 సంవత్సరంలు దాటి కులవృత్తి లో కొనసాగుతున్న కుమ్మరులకు పెన్షన్ అవకాశం కల్పించాలని కోరారు.ఎంపీ స్పందిస్తూ బి సీ లకు కూటమి ప్రభుత్వం లో న్యాయం జరుగుతుంది అని ముక్యంగా కుమ్మరులకు తగిన న్యాయం జరుగుతుంది అని సానుకూలంగా స్పందించారు.

# కర్నూలు జిల్లా ఆఫీస్ గోడౌన్ సందర్శించిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్) : కర్నూలులో ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కర్నూలు జిల్లా ఆఫీస్ మరియు గోడౌన్ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

# భారీ జాబ్ మేళా 1960 ఉద్యోగాలకు అవకాశం



విజయనగరం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కీలక ముందడుగు వేస్తూ డి ఆర్ డి ఏ సీడప్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి తెలిపారు విజయనగరం టీటీడీసీ మహిళా ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని మొత్తం 1960 ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నాయి. ఇది ఉద్యోగార్థులకు మంచి అవకాశం గా భావించవచ్చు.అభ్యర్థులు తమతో పాటు అవసరమైన పత్రాలు అయినవిద్యార్హత సర్టిఫికెట్లుఆధార్ కార్డుపాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుబయోడేటా తప్పనిసరిగా తీసుకువచ్చి మేళాలో పాల్గొనాలని అధికారులు సూచించారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కదిలిన చర్యలు సమస్యల పరిష్కారానికి వినతి



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలోని గ్రంథాలయాల స్థితిగతులు, పెండింగ్ బకాయిలు, అభివృద్ధి అవసరాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెం రెడ్డి సతీష్ కుమార్ దక్షిణ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను వివరించారు. ప్రస్తుతం జిల్లా కేంద్ర గ్రంథాలయం , సంస్థ కార్యాలయం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, దండు బజార్‌లో ఉన్న సొంత స్థలంలో శాశ్వత భవనం నిర్మాణం జరిగే వరకు ప్రభుత్వ భవనాలను తాత్కాలికంగా కేటాయించాలని కోరారు. దక్షిణ నియోజకవర్గంలోని ముప్పై ఆరు వ వార్డు రంగిరాజు వీధిలో ఉన్న బాలల గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిందని, దానిని తక్షణమే సమీప ప్రభుత్వ భవనానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం పుస్తక నిక్షేప కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రంథాలయాల్లో ఉచిత అంతర్జాల సదుపాయం, కంప్యూటర్లు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకుల సౌకర్యాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని శాసనసభ సభ్యుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# పేదల వైద్యానికి ఉచిత బస్సు సౌకర్యం

వడ్డి సత్యారావు చొరవ

పేదల వైద్యానికి ఉచిత బస్సు సౌకర్యం.



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్: వడ్డి సత్యారావు చొరవ అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం పొట్టిదొరపాలెం వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డి సత్యారావు ఆధ్వర్యంలో మంగళవారం రావికమతం నుండి తగరపువలస ఎన్ ఆర్ ఐ అనిల్ నిరుకొండ హాస్పిటల్ కు పేదప్రజల వైద్యం కోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 15 మంది పేషెంట్లు ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా కల్పించారు. ఈ సేవలను పొందిన పేషెంట్లు సంతోషం వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కాలేజ్‌లో డిఎస్పీ భార్గవి వెల్లడి







పెట్టకడబూరు ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : ఆదోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కాలేజ్ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని తెలిపారు. మొబైల్ మరియు సోషల్ మీడియాను అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించి చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళా విద్యార్థులు ధైర్యంగా చదువుకుని తమ లక్ష్యాలను సాధించాలని, చదువుతో పాటు స్వీయ రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మొబైల్ మరియు సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే ధైర్యంగా ముందుకు సాగుతూ చదువుతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, మంచి ప్రవర్తనతో కుటుంబానికి మరియు సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులు మరియు విద్యార్థినిలకు డిఎస్పీ భార్గవి మేడమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులు పాదయాత్రకు తరలిరండి

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు



కోడుమూరు ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జి రామ్ జి చట్టంగా మార్పు చేసి పేదల కడుపు కేంద్ర ప్రభుత్వం కొడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ , నియోజకవర్గం కార్యదర్శి శేషు కుమార్ యాదవ్ లు అన్నారు. మంగళవారం నాడు ఉపాధి హామీ కూలీల వద్ద జిరాంజీ చట్టం సంబంధించిన కరపత్రాలను పంచుతూ కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయదల్చిందో ఉపాధి కూలీలకు తెలియచెప్పారు. ఇందుకు నిరసనగా జిరాంజీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 10న సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నుండి బండపల్లి వరకు జరిగే పాదయాత్రకు వేలాదిగా ఉపాధి హామీ కార్మికులు తరలి రావాలని వారు కూలీలకు వివరించారు. మనమంతా ఏకమై కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు రంగడు, మధు , మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ శంకర్ , మహేష్ కరువు మీటింగ్ మాబు సుధాకర్ యాదవ్ , రామ్ నాయుడు పలువురు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జీవో ఎంఎస్ 60 ను రద్దు చేయాలి



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో అందరూ పి డి ఓ లు జిఓ. ఎమ్ ఎస్.60 ను రద్దు చేయుటకు ప్రతిపాదించుట కొరకు గొలుగొండ ఎంపీడీవో గారికి వినతి పత్రం అందించడం జరిగినది.పంచాయతీ కార్యదర్శులకు పేస్కేల్ తగ్గించిన ప్రభుత్వం పేస్కేల్ ను రూ.28,280 నుండి రూ.25,220కి తగ్గించిన ప్రభుత్వం గతంలో జీవో 91 ప్రకారం గ్రేడ్ 3గా అప్ గ్రేడ్ చేసి పేస్కేల్ రూ.28,280 అమలు చేసిన ప్రభుత్వం జీవో 91 సవరించి జీవో 60 విడుదల చేసి పేస్కేల్ రూ.25,220కు తగ్గించినప్రభుత్వం జీవోసవరణను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

## అధిక ఉత్పత్తి ఉన్న 25 కిలోమీటర్ల

# దూరం ఉన్న రైతుల వద్దకే కొనుగోలు

ప్రకృతి వ్యవసాయ రైతులకు బిగ్ బిస్కెట్ మార్కెట్ లింకేజ్ అవకాశాల పరిశీలన



(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్) : డోన్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ రైతులకు బిగ్‌బాస్కెట్ మార్కెట్ లింకేజ్ అవకాశాల పరిశీలన మామిడి,అరటి, కూరగాయల పంటల క్షేత్ర సందర్శన కలెక్షన్ సెంటర్ ఏర్పాటు సాధ్యతపై అధ్యయనంనంద్యాల జిల్లా డోన్ డివిజన్ పరిధిలో బిగ్‌బాస్కెట్ టీమ్ మరియు ఆర్ వై ఎస్ ఎస్ ఎస్ పి ఎం యు టీమ్ సంయుక్తంగా పొలాలలోకి వెళ్లి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ (ఎన్ ఎఫ్) కూరగాయలు,పండ్లు మరియు పుష్ప పంటలకు మార్కెట్ లింకేజ్ అవకాశాలను పరిశీలించడం,అలాగే కలెక్షన్ సెంటర్ ఏర్పాటుకు అంచనా వేయడం పొలాలను పరిశీలించిన ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు. పరిశీలన భాగంగా ఓబుళాపురం, ధర్మవరం,గోసానిపల్లి, చింతలపేట గ్రామాలలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి మామిడి, అరటి,ఉల్లి,చామంతి మరియు కూరగాయల పంటలను పరిశీలించారు.పంట దిగుబడుల ఆధారంగా అధిక ఉత్పత్తి ఉన్న రైతుల వద్ద 25 కిలో మీటర్ల పరిధిలో నేరుగా పొలం వద్ద కొనుగోలు చేపడతామని, తక్కువ ఉత్పత్తి ఉన్న రైతుల కోసం కలెక్షన్ సెంటర్ల ద్వారా కొనుగోలు నిర్వహిస్తామని బిగ్‌బాస్కెట్ ప్రతినిధులు తెలిపారు.అలాగే అవసరాలకు అనుగుణంగా పంట ప్రణాళికలు రూపొందించి నిరంతర ప్రొక్యూర్మెంట్ మరియు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఆసక్తి ఉన్న రైతుల వివరాలను సేకరించి పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున,సీనియర్ మేనేజర్ బిగ్ బాస్కెట్ హెడ్ ఆర్గానిక్ సిసిస్ అనిల్ రెడ్డి,ఆఫీసర్ క్రాంతి కుమార్, శ్రీకాంత్ కుమార్, వై ఈ ఎల్ మార్కెటింగ్ ఆర్ వై ఎస్ ఎస్ కి ఎం యు టీం కె రవీంద్ర ఆచారి, ఎన్ ఎఫ్ ఏ మార్కెటింగ్ డి పిఎం రామాంజనేయులు, ఎంటి,ఎఫ్‌ఎం టి సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు నిత్య ఆశగా డాక్టర్ రామ్‌కుమార్ సేవలు







ఉచిత వైద్య శిబిరాలతో సేవా పథం

ప్రతి నెల బియ్యం పంపిణీతో మానవతా సందేశం

సీపీ బగ్చీ చేతుల మీదుగా సేవా కార్యక్రమ ప్రారంభం

ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 7యువతరం న్యూస్ : సమాజంలో నిరాశ్రయులు, పేదలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు అండగా నిలుస్తూ, మానవతా సేవలలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న డాక్టర్ కాంద్రేగుల వెంకట రామ్‌కుమార్ సేవలు విశేషంగా నిలుస్తున్నాయి. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ ప్రశంసించారు. లక్ష్మీ గాయత్రి ట్రస్ట్, లక్ష్మీ గాయత్రి ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని నిరాశ్రయ గృహంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సీపీ బగ్చీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 11 ఏళ్లుగా రామ్‌కుమార్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పటివరకు 600కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి నెలా పేదల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా పరీక్షలు, మందులు అందించడం మాత్రమే కాకుండా, ఆహార భద్రతపై కూడా దృష్టి పెట్టడం విశేషమన్నారు. ఈ శిబిరంలో భాగంగా నిరాశ్రయులకు 20 బియ్యం బస్తాలను పంపిణీ చేయడం ఆయన సేవాభావాన్ని ప్రతిబింబిస్తుందని కొనియాడారు. డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ, పేదలు, వృద్ధులు ఎప్పుడైనా వైద్య సహాయం కోసం తనను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రతి నెలా నిరంతరంగా బియ్యం పంపిణీతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. సేవా కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు అల్పాహారం కూడా ఏర్పాటు చేశారు. 'ఆపరేషన్ జ్యోతిర్గమయ' కార్యక్రమంలో భాగంగా పోలీసులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి నిరాశ్రయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గాయత్రి ఆస్పత్రి డ్యూటీ డాక్టర్లు రమేష్, ఆనంద్, జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ ప్రతినిధి వాకా సునీతతో పాటు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. సేవే పరమోద్దేశంగా భావిస్తూ, నిరంతరం పేదల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్న డాక్టర్ రామ్‌కుమార్ సేవలు సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయి.

# భారతీయ జనతా పార్టీ శ్రేణులకు రాజకీయ శిక్షణ తరగతులు





బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : మంగళవారం బిజెపి చర్ల మండల కార్యాలయం నందు మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రసంగిస్తూ,,భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కు పార్టీ సిద్ధాంతాలు అవగాహన కల్పించడం ఎన్నికల సంసిద్ధత కోసం ప్రశిక్షణ అభియాన్ కార్యశాల ఈ నెల 10.11 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు,భద్రాచలం నియోజకవర్గం లోని చర్ల,వెంకటాపురం, వాజేడు మండలాల కార్యకర్తలు అందరికీ కలిపి వాజేడు లోని హరిత హోటల్ నందు 24గంటల కార్యశాల ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు, కార్యశాల కేంద్రంగా స్కాన్ చేసి ప్రతి కార్యకర్త తన హాజరు వివరాలు అప్లోడ్ చేయవలసి ఉంటుందనిఅన్నారు,మండలం లోని ప్రతి కార్యకర్త ఈ శిక్షణ తరగతుల కు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు,ఈ శిక్షణ తరగతుల కు హాజరైన కార్యకర్తల కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల వరకు పార్టీ కల్పించే పదవులు పొందడానికి అర్హత ఉంటుంది అని తెలిపారు,ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం,వెంకటాపురం మాజీ అధ్యక్షులు రఘురామ్ కార్యదర్శులు శ్రీనివాస చారి,విశ్వనాథం మాధవరావు ఇర్పా సుబ్బారావు పర్సిక వినయ్ సరియం ధర్మ రాజు బోడిక సందీప్,సమ్మయ్య తరుణరెడ్డి లోక నాదం వెంకటేశ్వర్లు సొంత పూరి సతీష్ ఇర్పా జస్వంత్,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకంగా నిఘా ఉంచాలి

జిల్లా ఎస్పీ తుహీన్ చిన్హా.



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : వేసవి సెలవుల్లో విద్యార్థులు, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి విజ్ఞప్తి.పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులు మరియు చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు కోరారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన జలాశయాల వద్దకు వెళ్లకుండా చూడటం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు కీలక సూచనలు జారీ చేశారు పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి లేదా స్నానాల కోసం సమీపంలోని చెరువులు, బావులు, కాలువలు, సముద్ర తీరం మరియు నీటి కుంటల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది. నీటి లోతు తెలియక, ప్రవాహ వేగానికి లోనై ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే ముప్పు ఉంది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా అటువైపు వెళ్లనివ్వ కూడదు.పిల్లలు ఇంటి వద్ద ఉన్న సమయంలో వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉంటున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో పిల్లలు బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండేలా జాగ్రత్త పడాలి.నీటి ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను, గతంలో జరిగిన విషాద సంఘటనలను పిల్లలకు వివరించి వారిలో అవగాహన పెంపొందించాలి. సరదా ప్రాణాంతకం కాకూడదని వారికి తెలియజేయాలి.సెలవుల్లో పిల్లలను ఆటపాటలు, కథల పుస్తకాలు చదవడం లేదా వేసవి శిక్షణ శిబిరాల వైపు మళ్లించడం ద్వారా వారి సమయాన్ని సురక్షితంగా మరియు ఉపయోగకరంగా మార్చవచ్చు.జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు, స్థానికులు అలల ఉధృతిని గమనించాలి. హెచ్చరిక బోర్డులు ఉన్న చోట నీటిలోకి దిగడం ప్రాణాంతకమని గుర్తించాలి."పిల్లల భవిష్యత్తు మరియు వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యత. వేసవి సెలవుల్లో ఏ ఒక్క కుటుంబంలోనూ విషాదం చోటుచేసుకోకూడదన్నదే మా ఉద్దేశ్యం.జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది, ప్రజలు కూడా సహకరించాలి" అని ఎస్పీ గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవిస్తే వెంటనే డయిల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరడమైనది.

# క్యూబా సంఘీభావ నిధికి విరివిగా విరాళాలు ఇచ్చిన సోషలిస్ట్ క్యూబాకు అండగా నిలిచిన వ్యాపారులుప్రజలకు అభినందనలు తెలియజేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 07 యువతరం న్యూస్: సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ క్యూబా సంఘీభావ నిధి వసూలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా కర్నూలు నగరము కొత్త బస్టాండ్ సుందరయ్య సర్కిల్ నుండి బళ్లారి చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు సిపిఎం పార్టీ న్యూ సిటీ కమిటీఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి షాప్ టు షాపు తిరుగుతూ విరాళాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు నాయకత్వం వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి హాజరై క్యూబా సంఘీభావ నిధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున్న భీకర యుద్ధం వల్ల తలెత్తుతున్న ఆర్థిక మానవతా సమస్యలు పర్యవసానాలు మిక్కిలి ఆందోళన కలిగిస్తున్నాయి అన్నారు. 67 సంవత్సరాలుగా క్యూబా పై ఎన్ని కుట్రలు చేసినా క్యూబాను అమెరికా ఓడించలేకపోయింది. దురంకారపూరితంగా సామ్రాజ్యవాద ధోరణితో తీసుకుంటున్న చర్యలు ప్రపంచాన్ని అస్థిరత అభద్రత వైపు నడిపిస్తున్నాయి. నిన్న పాలస్తీనా వెనజులా ఈరోజు ఇరాన్ రేపు క్యూబా అంటూ అమెరికా లక్ష్యంగా పెట్టుకున్నది ఈ నిరంకుశ వాదాన్ని నిలువరించాలని క్యూబా పోరాడుతుంది క్యూబా పై సైనిక చర్యలు తప్పవంటూ ఆకుపై చేసుకుంటామంటూ ట్రంపు బెదిరింపులు చేస్తున్నాడు ఇది చాలా దుర్మార్గం అన్నారు. అమెరికా విధించిన ఆంక్షలు వల్ల ఆర్థిక ద్రవ్య వాణిజ్య సమస్యలు తల ఎత్తి క్యూబా ప్రజలు విలవిలలాడుతున్నారు అన్నారు. అమెరికా ఆంక్షలు క్యూబా ఆరోగ్యరంగంపై తీవ్రంగా దాడి చేశాయి. ఔషధాలు వ్యాక్సిన్లు ఉత్పత్తి చేయగల సామర్థ్యాలను దెబ్బతీశాయి. క్యూబండ్ల విదేశీ కరెన్సీ అనేది పూర్తిగా అందుబాటులో లేకుండా పోయింది పర్యాటక రంగం మూతపడింది విదేశీ కరెన్సీ లేకపోవడం లో లేకపోవడంతో క్యూబా ఇంధనం కొనలేక పోతుంది. క్యూబా ప్రజలు ఆహారము ఔషధ కొరత వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. క్యూబా కమ్యూనిస్టు దేశము 2019 సంవత్సరంలో కరోనా సోకి ప్రజలు పిట్టల వలె రాలిపోతుంటే చూస్తూ సహించలేక ప్రపంచ దేశాలకు వేలాది మంది సోషలిస్టు క్యూబా దేశ డాక్టర్లను పంపి ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలను కాపాడినటువంటి మానవతా దృక్పథం కలిగినటువంటి సోషలిస్టు దేశం క్యూబా కేవలం కోటి జనాభా కలిగిన క్యూబా దేశమంటే అమెరికాకు ఎందుకంత వణుకు పుడుతుంది అని అన్నారు. క్యూబా ప్రజలు ఐక్యమత్యంతో ఎన్ని ఆంక్షలు విధించినా కరెంటు లేకున్నా ఆక్సిజన్ లేకున్నా ఆహారం లేకున్నా అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగే ప్రసక్తే లేదని గీటుగా నిలబడినటువంటి క్యూబా ప్రజలకు భారత ప్రజలందరూ సంఘీభావంగా నిలబడి విరివిగా విరాళాలు ఇచ్చి క్యూబాప్రజలకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీఎస్ రాధాకృష్ణ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు సిహెచ్ సాయిబాబా కే.సుధాకరప్ప వై నగేష్ కే ప్రభాకర్ సిపిఎం పార్టీ నగర నాయకులు ఎం భాస్కర్, ఎంసీ ఆనంద్, ఎస్ మహమ్మద్ రఫీ, ఎస్ హుస్సేన్ భాష, సి శేషాద్రి, కె.వి జనార్దన్ రావు, రోశయ్య, పెద్దబాబు, ఆర్ మద్దిలేటి, శ్రీనివాసులు, మల్లి, హమాలీ కార్మికులు మొదలగు వారు పాల్గొన్నారు.

# నడక కవిత్వానికి దిక్సూచి నల్లా నరసింహమూర్తి కలం



అమలాపురం ప్రతినిధి మార్చి 7 యువతరం న్యూస్: ఆధునిక తెలుగు సాహిత్యంలో శతాధిక నడక నానీ ల కవితా సంపుటాలు రచించి నడక ఉద్యమాన్ని సమాజపరం చేసిన ఘనత నడకకవి నల్లా నరసింహమూర్తికి చెందుతుందని అమలాపురం మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం అమలాపురం మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య సదస్సులోఅనంతలక్ష్మి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సాహితీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం పొందిన నడక కవి నల్లా నరసింహమూర్తి ని మహిళా వాకర్స్ క్లబ్ ఘనంగా సన్మానించింది. మహిళ వాకర్స్ క్లబ్ సెక్రటరీ గోటేటి లక్ష్మి మాట్లాడుతూ.. కవిత్వంలో సామాజిక అంశాలతో కొత్త కొత్త భావాలకు రూపం ఇచ్చే నరసింహమూర్తికలం ఎంతో మందికి వెలుగు దారి చూపుతోందని అన్నారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగు భాషాభివృద్ధికి కవిత్వానికి సాహిత్యానికి నిరంతరం సేవలు చేస్తున్న నరసింహా మూర్తి ని ప్రశంసించారు. ఈ ఉగాది పురస్కారం మీ సాహితీ ప్రతిభను ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు. సన్మాన కార్యక్రమంలో మహిళా వాకర్స్ ప్రతినిధులు గోకరకొండ కరుణశ్రీ, శ్రీగిరి పద్మావతి ,భమిడిపాటి పద్మావతి, పడాల కాంతి శ్రీ, డాక్టర్ జి సాయి శ్వేత పాల్గొని కవిని అభినందించారు.

# తూము ఏర్పాటుతో 2 వేల ఎకరాలకు సాగునీరు

### జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు





వెల్దుర్తి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : అందరినీవా కాల్వకు సంబంధించి మల్లెపల్లి సమీపంలో తూము ఏర్పాటు చేస్తే 20 ఎకరాలకు సాగునీరు అందుతుందని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డి పల్లి సుబ్బరాయుడు తెలిపారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఇచ్చిన హామీ మేరకు తూము ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మంగళవారంఇరిగేషన్ ఈఈ ప్రసాద్ రావు, డిఈ హరి ప్రసాద్, ఏఈ వెంకటేశ్వర్లు తూము ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. తూము ఏర్పాటు చేస్తే మల్లేపల్లి, నార్లపురం, బొమ్మిరెడ్డి పల్లె రైతులకు సాగునీరు అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యార్డు చైర్మన్ నబి సాహెబ్, తెదేపా నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం








కొత్తపల్లి ఏప్రిల్ 7 యువతరం న్యూస్ : మండలంలోని సిద్దేశ్వరం బెల్లం కామక్షమ్మ గుడి సమీపంలో కృష్ణానదిలో మంగళవారం గుర్తు తెలియని మగ మృత దేహం లభ్యమైనట్లు కొత్తపల్లి ఎస్సై జయశేఖర్ తెలిపారు మృతుని వయస్సు సుమారు 35 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉండొచ్చన్నారు. ఎటువంటి దుస్తులు లేకుండా ముఖం గుర్తు పట్టలేని విధంగా ఉందని, రెండు మోకాళ్లను పసుపు కలర్ తాడుతో సుమారు 20 కేజీ రాతిబండను కట్టి నీటిలో వేసినట్లు గుర్తించామన్నారు. అలాగే చేతి మణికట్టుకు కూడ తాడుతో కట్టినట్లు. అనవాలు ఉన్నాయన్నారు. కడుపు మొత్త చీల్చడంతో అంతర్భాగాలు బయటపడ్డాయన్నారు. ఎవరైన హత్య చేసి అనవాలు గుర్తించకుండా నీటిలో కృష్ణానదిలో పాడేసినట్లు అనుమానం వ్యక్తం అవుందన్నారు. గోకవరం వీఆర్వో శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9121101185 నెంబర్కు సంప్రదించాలన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జంట మృత దేహాలు లభ్యమయ్యాయి. అలాగే గత ఏడాది చీమలతిప్పా ప్రాంతంలో మగశవం

# బెల్లం, చక్కెర.. ఈ రెండింటిలో ఏది పిల్లలకు మంచిదో తెలుసా?




శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు.. తాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు. మరికొందరు తల్లిదండ్రులు ఈ విషయంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల పిల్లలకు అధిక చక్కెర కలిగిన ఆహారాలు ఇస్తుంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి చిన్న పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది? ఎన్ని సంవత్సరాల తర్వాత పిల్లలు తీపి ఆహారాలు తినడానికి అనుమతించాలి. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బెల్లం, చక్కెర వంటి తీపి పదార్థాలు ఇవ్వకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత, అంటే రెండు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బెల్లం ఇవ్వవచ్చు. కానీ దాని పరిమాణం చాలా తక్కువగా ఉండాలి. చక్కెరతో పోలిస్తే బెల్లం పిల్లలకు ఇవ్వడం ఆరోగ్యానికి మంచిదే. కానీ దానిని తక్కువ పరిమాణంలో మాత్రమే ఇవ్వాలి. బెల్లంలో ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అన్నారు.

# కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపిన చేనేత ఐక్యవేదిక

### చేనేత భరోసా రూ 25 వేలు త్వరలో అందిస్తాం
### నేతన్న విగ్రహం అనంతపురం నగరంలో ఏర్పాటుకు నా సహకారం ఉంటుంది
### దగ్గుపాటి ప్రసాద్,అనంతపురం శాసనసభ్యులు.




అనంతపురం ప్రతినిధి ఏప్రిల్ 07 యువతం న్యూస్: కూటమి ప్రభుత్వం చేనేతలకు మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్స్ కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించినందుకు అనంతపురం జిల్లా చేనేతలు కృతజ్ఞత సభ ద్వారా కృతజ్ఞతలు తెలపడం శుభ పరిణామం అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హోంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అధ్యక్షతన అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్తు అమలు చేసిన కూటమి ప్రభుత్వముకు కృతజ్ఞత సభ నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువగలం రథసారథి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేతల బాగు కోసం విద్యుత్ భారం నుండి విముక్తి చేయాలనే సంకల్పంతో ఏప్రిల్ 1 నుండి మగ్గాలకు ఉచిత కరెంటును అమలు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో లక్షకుపైగా చేనేత కుటుంబాలకు విద్యుత్ బిల్లు రాష్ట్ర ప్రభుత్వమే 150 కోట్ల రూపాయల వరకు భారం మోయడం జరుగుతోందన్నారు కూటమి ప్రభుత్వం త్వరలోనే నేతన్న భరోసా పథకం ద్వారా 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందివ్వబోతుందని తెలిపారు. పేదలకు ఎన్టీఆర్ గృహాలు నిర్మాణంలో భాగంగా చేనేతలకు అదనంగా 50 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చేనేత కార్మికులకు పెన్షన్ పొందకుండా కొర్రీలు వేస్తూ జీవో నంబర్ 177ను తీసుకురావడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ జీవోను రద్దు చేసేందుకు మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా కేంద్రంలో నేతన్న విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. చేనేత సమస్యల పట్ల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం చేనేతలు ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి అందరితో సంబరాలు నిర్వహించడం విశేషం. చేనేతలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ధర్మవరంలో మంత్రి సత్య కుమార్,సవిత కృషితో చేనేత క్లస్టర్ మంజూరు అయిందని ఎంతోమంది కార్మికులకు ఉపయోగపడుతుందని తెలిపారు. 93 వేల మంది హ్యాండ్లూమ్ కార్మికులకు 11వేల మంది పవర్లూమ్స్ కార్మికులకు ఉచిత విద్యుత్తు లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు బాబురావు,తొగట వీర క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయ ప్రసాద్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జింక సూర్యనారాయణ,ఆర్.మహదేవ ప్రసాద్,బోనాల గోవింద మారుతి ప్రసాద్,నిమ్మల సదాశివ, చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశులు, మాజీ సర్పంచ్ నాగార్జున, బండి శ్రీనివాసులు, జొన్న నాగభూషణం, రాజేంద్ర ప్రసాద్, పుత్త ఎర్రిస్వామి, బద్దల మంజునాథ్,వద్ద రాజశేఖర్, డాక్టర్ వీరబద్రయ్య, సోము, దేవరకొండ నరసింహులు, జానపాటి సత్యనారాయణ,గోపి తదితరులు పాల్గొన్నారు.

# జలుబు తీవ్రత పెరిగే కొద్దీ R S V సంక్రమించే ప్రమాదం పెరుగుతుందా?



శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, మేము ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ఊపిరితిత్తులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని డాక్టర్ హిమాన్షు వివరించారు. ఇది చాలా సాధారణం. చాలా మంది పిల్లలు రెండు సంవత్సరాల వయస్సులోనే ఇన్ఫెక్షన్ బారిన పడతారు. ఇది పెద్దలకు కూడా సోకుతుంది. అయితే పిల్లలలో కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. కొంతమందిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. వీరిలో 12 నెలలు, అంతకంటే తక్కువ వయస్సు ఉన్న శిశువులు, ముఖ్యంగా వివిధ వ్యాధులతో సతమతమయ్యే శిశు వులు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్నవారు ఉన్నారు. ఏడాది పొడవునా %=ాం% కేసులు కనిపిస్తాయి. కానీ శీతాకాలంలో అవి కొద్దిగా పెరుగుతాయని డాక్టర్ హిమాన్షు వివరించారు . ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, %=ాం% ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది, దీని వలన వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుంది. విటమిన్-డి లోపం కూడా ఈ సీజన్‌లో వైరస్ ప్రమాదాన్ని పెంచుతుంది. కి చెందిన చాలా కేసులు పిల్లలలో సంభవిస్తాయని, వైరస్ కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుందని, గరిష్టంగా రెండు వారాలు పడుతుందని డాక్టర్ హిమాన్షు వివరిస్తున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, దాని లక్షణాలు తీవ్రంగా ఉండవచ్చు. నిరంతర దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం లేదా గురక వస్తే, మీరు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఈ సందర్భంలో నిర్లక్ష్యం సహించకూడదని డాక్టర్ హిమాన్షు సూచిస్తున్నారు.

**ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

**చలిగా ఉండటం..**
**తీవ్రమైన ఒళ్లు నొప్పులు..**
**గొంతు నొప్పి**
**ముక్కు కారటం**
**తేలికపాటి జ్వరం**
**వేగంగా శ్వాస తీసుకోవడం**
**ముక్కులు మూసుకుపోవడం**
**నిరంతర ముక్కు కారడం..**


**ఎలా నివారించాలి?**

**చల్లని గాలి నుండి పిల్లలను రక్షించండి**
**తరచుగా చేతులు కడుక్కోండి**
**రద్దీగా ఉండే ప్రదేశాలకు పిల్లలను తీసుకెళ్లకుండా ఉండండి.**

# ముల్తానీ మట్టి ఫేస్ ప్యాక్ ఎప్పుడైనా ట్రై చేశారా? చందమామ లాంటి అందం మీ వెంటే..









ముల్తానీ మట్టిని చాలా మంది అమ్మాయిలు ముఖానికి రాసుకుంటారు. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది అదనపు నూనె, మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఇది చర్మం, జుట్టును శుభ్రంగా, మెరిసేలా చేస్తుంది..

ముల్తానీ మట్టి చర్మం నుంచి సెబమ్‌ను గ్రహిస్తుంది. ముఖంపై జిడ్డును తగ్గిస్తుంది. దీనివల్ల చర్మం తాజాగా, మ్యాట్‌గా కనిపిస్తుంది. ముల్తానీ మట్టిని ఉపయోగించడం వల్ల ఇతర ఖరీదైన ఉత్పత్తుల అవసరం తొలగిపోతుంది.

**1 / 5**

ముల్తానీ మట్టి బ్లాక్ హెడ్స్ ను కూడా తగ్గిస్తుంది. దీని సహజ బంకమట్టి చర్మం రంధ్రాల నుంచి మురికి, నూనె, బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ను తగ్గిస్తుంది.

**2 / 5**

ముల్తానీ మట్టి మృతకణాలను తొలగిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. ఎండ వల్ల చర్మం నల్లబడటాన్ని తగ్గిస్తుంది.


**3 / 5**

ముల్తానీ మట్టి టాన్ తొలగించడానికి, వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై ఉన్న పెద్ద రంధ్రాలను బిగించడానికి సహాయపడుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా కనిపిస్తుంది. దీని శీతలీకరణ లక్షణాలు వేసవిలో చర్మాన్ని చల్లబరుస్తాయి. ఎరుపును తగ్గిస్తాయి.

**4 / 5**

ముల్తానీ మట్టి చర్మ అసమానతలను తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన చర్మ ఆకృతిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, పెరుగు, తేనె లేదా పాలు వంటి వాటితో కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయవచ్చు.

# పల్లీలు తింటే మతిమరుపు కూడా తగ్గుతుందా?



పండుగలు, వేడుకలప్పుడు బాదం, జీడిపప్పు,వాల్‌నట్స్ లాంటి గింజలను బహుమతులుగాఇవ్వడం రివాజు. కానీ, పోషకాలతో నిండిన పల్లీలను మాత్రం మనం అంతగా పట్టించుకోం.అయితే, ఖరీదైన గింజల్లో ఉండే పోషకాలన్నీపల్లీల్లో ఉంటాయన్నది నిజం. పల్లీలు మనం అనుకుంటున్నట్టు గింజల వర్గానికి చెందవు. ఇవి కంది, శనగ లాంటి కాయధాన్యాలైన లెగ్యూమ్స్ కుటుంబానికి చెందినవి.

**ఇన్ఫోగ్రాఫిక్‌ప్రొటీన్ల నిధులు**

నాణ్యమైన ప్రొటీన్లకు చవకగా అందుబాటులో ఉండే వనరులు ఏవైనా ఉన్నాయా? అంటే సమాధానం పల్లీలే. 30 గ్రాముల పల్లీల నుంచి 160 క్యాలరీల శక్తి, 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తాయి. ఇతర గింజలతో పోలిస్తే మరింత ఎక్కువగా అర్జినైన్ అనే అమైనో యాసిడ్ పల్లీల ద్వారా సమకూరుతుంది. ఇది ఇమ్యూనిటీకి, గుండె ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. శరీరంలో నైట్రిక్ ఆమ్లం తయారీకి అర్జినైన్ కీలకం. రక్తనాళాలను వెడల్పు చేయడం ద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. దీంతో గుండెపోటు ముప్పు తగ్గుతుంది.

**గుండెకు అండగా**

పల్లీల్లో కొవ్వు ఎక్కువగా ఉంటుందనేది నిజమే. అయితే అది గుండెకు మంచి చేసేదే. పల్లీల్లో ఉండే కొవ్వు.. మోనోసాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు సంబంధించింది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. దీనికి అదనంగా పల్లీలు గుండెకు అండగా నిలిచే యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్‌ను కలిగి ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో దోహదపడతాయి. పల్లీల్లో ఉండే ప్లాంట్ ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడుతుంది.

**అల్జీమర్స్‌నూ తగ్గించగలవు**

పల్లీల్లో రెస్‌వెరట్రాల్ అనే పాలిఫినాల్ ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. వయసు మీదపడటాన్ని వాయిదా వేస్తుంది. వీటిలో నియాసిన్ ఉంటుంది. ఇది రెం-వెరట్రాల్‌తో జతకలవడంతో పల్లీల్లో అల్జీమర్స్‌ను నివారించే శక్తి కూడా ఉంటుంది.

**చర్మానికీ మేలు**

పల్లీల్లో ఓలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ సాయపడుతుంది. చర్మానికి మంచి చేస్తుంది.మంచి చిరుతిండి పోహా, ఉప్మా, పెరుగన్నం, పులిహోర%ౌ% ఇలా వివిధ ఆహార పదార్థాల్లో పల్లీలు కలుపుకొంటే మంచిది. ఉప్పు వేయకుండా వేయించిన పల్లీలను మధ్యాహ్న సమయంలో స్నాక్స్‌గా తీసుకోవచ్చు. పల్లీల కారం అన్నంలో కలుపుకొని తిన్నా తగినన్ని పోషకాలు అందుతాయి.

# ఏఐని నమ్ముకుంటే మన తెలివి తెల్లారిపోయినట్టే




చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అంతటా పోటీ వాతావరణమే. ఈ పోటీ ఇప్పటివరకు మనుషుల మధ్యే! కానీ, భవిష్యత్తులో మన పోటీదారు ఎవరో తెలుసా? ఇప్పుడు మనం వాడేందుకు ఎంతగానో ఇష్టపడే ఏఐ. అవును.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మన తెలివిని తెల్లారిపోయేలా చేస్తున్నది. మనల్ని బద్ధకస్తుల్ని చేసేస్తున్నది. ఎంతలా అంటే.. మన గురించి మనం చెప్పుకోవడం మానేసి.. ఏఐని చెప్పమనే స్థితికి వచ్చేశాం. అందుకే.. తాజాగా కొన్ని కంపెనీలు ఓ ట్విస్ట్ ఇస్తూ ప్రకటనలు జారీ చేశాయి. ఏఐతో క్రియేట్ చేసిన రెజ్యూమెలను నమ్మేంత పిచ్చోళ్లం కాదంటున్నాయి.అలా జెనరేట్ చేస్తే రిజెక్ట్ చేస్తామని కుండబద్దలు కొడుతున్నాయి. ఎందుకిలా అంటే.. "టెల్ అజ్ అబౌట్ యువర్ సెల్ఫ్?' అని అడిగితే.. మీరు చెబుతారా? ఏఐ వచ్చి చెబుతుందా?' అని అభ్యర్థుల్ని ప్రశ్నిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్, లాజిస్టిక్స్.. లాంటి రంగాల్లో ఈ రకమైన ఏఐ రెజ్యూమెల వడపోత పక్కాగా అమలు చేస్తున్నాయి కంపెనీలు.తమ స్కిల్స్‌ని అభ్యర్థులు స్వయంగా రాసినట్టుగా అనిపిస్తే మాత్రమే ఆ రెజ్యూమెలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏఐ టూల్స్‌తో డెవలప్ చేసినవి బుట్టదాఖలు చేస్తున్నాయి. కొన్ని సర్వేల ప్రకారం ఏఐ టూల్స్ వాడి రెజ్యూమెలు రాస్తున్నవారి శాతం పెరుగుతున్నదట. అమెరికాలో 28 శాతం మంది ఏఐని విరివిగా వాడుతున్నారట. జెనరేషన్ 'జెడ్' ఏఐ టూల్స్ వాడకంలో ముందు వరుసలో నిలుస్తున్నది.ఈ నేపథ్యంలో వ్యక్తిగత విషయాలను వెల్లడించడానికి కూడా ఏఐపై ఆధారపడుతున్న వాళ్లలో ఏపాటి స్కిల్స్ ఉంటాయో అన్న అనుమానం కొద్దీ.. కంపెనీలు కాస్త కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఏది ఏమైనా.. కెరీర్‌కి కీలకమైన రెజ్యూమెను క్రియేట్ చేయడంలో ఏఐ సాయం తీసుకున్నప్పటికీ చివరగా.. మీరే క్షుణ్ణంగా రీరైట్ చేసుకుని స్పష్టంగా, సెన్సిబుల్‌గా ఉండేలా జాగ్రత్తపడటం అవసరం!

# ప్యాకెట్ పాలను ఎక్కువ సేపు మరిగిస్తే జరిగేది ఇదే



ఇంటర్నెట్ డెస్క్: పాలను చాలా మంది ఇష్టంగా తాగుతారు. ఒకప్పుడు నేరుగా గెదేలు, ఆవులు ఉన్న వారింటికి వెళ్లి పాలు తెచ్చుకునే వారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. గ్రామాల్లోకి సైతం పాల ప్యాకెట్లు వచ్చాయి. ఇక పట్టణాలు, నగరాల విషయానికి వస్తే చెప్పనవసరం లేదు. కొన్ని అసాధారణ పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన పిల్లలకు సైతం ప్యాకెట్ పాలు పటిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి ప్యాకెట్ పాలను ఎంత సేపు మరిగించాలో మీకు తెలుసా. ఎక్కువ సేపు మరిగిస్తే జరిగే అనర్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలలో అనేక పోషకాలు..**

పాలలో అనేక పోషక విలువలు ఉంటాయని మనకు తెలుసు. ఇందులో ఉండే క్యాల్షియం మన ఎముకలను దృఢంగా చేస్తుంది. అందుకే చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రతిరోజూ ఒక గ్లాసు చొప్పున కుటుంబసభ్యులు ఇస్తుంటారు. దీంట్లో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ప్యాకెట్ పాలు వాడే వారు వాటిని ఎక్కువ సేపు మరిగించకూడదని డైటీషియన్లు చెప్తున్నారు. అలా మరిగించడం వల్ల వాటిలోని పోషకాలు, విటమిన్లు నశిస్తాయని చెప్తున్నారు.

**ఎక్కువ సేపు మరిగిస్తే ఏం జరుగుతుంది?**

పాలను ప్యాక్ చేయడానికి ముందు పాశ్చరైజ్ చేస్తారు. అంటే 71డిగ్రీల సెల్సియస్ వద్ద వాటిని వేడి చేసి మళ్లీ సున్నా డిగ్రీల వద్ద చల్లబరుస్తారు. ఆ తర్వాత వాటిని ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తారు. దీని వల్ల వివిధ రకాల అనారోగ్యాలు, వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా చనిపోతుంది. ఈ విధానంలో మైక్రో ఆర్గానిజంల సంఖ్య గణనీయంగా తగ్గించి పాలను వాడుకునేందుకు అనువుగా మారుస్తారు. ఇలాంటి పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఇంతకు ముందు మనం చెప్పుకున్నట్లు 71డిగ్రీల సెల్సియస్ వద్ద వేడి చేసి చల్లబరిచిన పాలను మళ్లీ మనం అతిగా వేడి చేస్తే అందులోని పోషక విలువలు దెబ్బతింటాయని నిపుణులు చెప్తున్నారు.

**ఐదు నిమిషాలకు మించి వద్దు..**

అందుకే ప్యాకెట్ పాలను వాడేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పాలు పొయ్యి మీద పెట్టి ఇతరత్రా పనులు చేయవద్దు. అక్కడే ఉండి ఐదు నిమిషాలపాటు వేడి చేస్తే సరిపోతుంది. ఐదు నిమిషాలకు మించి వాటిని వేడి చేయవద్దు. అంతేకాకుండా ఏ రోజు ప్యాకెట్ పాలను ఆ రోజే వాడుకోవడం మంచిది.

# గతంలో పేర్లు మార్చుకున్న దేశాలివే



ఇండియా పేరు మారబోతున్నదా? మన దేశాన్ని కేవలం భారత్ అని మాత్రమే పిలవాలా? ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఊహాగానాలు దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో అసలు ఒక దేశం పేరును అంత సులువుగా మార్చేయొచ్చా? గతంలో ఏ దేశాలైనా తమ పేర్లను మార్చుకున్నాయా? వంటి వివరాలను ఇప్పుడు చూద్దాం..

**తుర్కియే**

ఈమధ్యకాలంలో పేరు మార్చుకున్న దేశం తుర్కియే. 2022లో ఐక్యరాజ్యసమితి ఆమోదంతో టర్కీ అని ఉన్న తమ దేశం పేరును తుర్కియేగా మార్చుకుంది. ఇలా పేరు మార్చుకోవడం వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. టర్కీ అంటే ఫెయిల్యూర్, మూరు?డు, సిల్లీఫెలో అని ఇంగ్లిష్‌లో అర్థం వస్తుంది. దీంతో తక్కువ చేసేలా ఉన్న పేరును మార్చుకోవాలని భావించారు. దీంతో తుర్కుల సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికత, విలువలకు అద్దంపట్టేలా ఉన్న తుర్కియే పేరును ఖరారు చేసుకున్నారు.

**శ్రీలంక**

మన పొరుగున ఉన్న శ్రీలంక దేశానికి కూడా గతంలో చాలా పేర్లు ఉండేవి. విజయ అనే రాజు పాలించినపప్పుడు ఆ దేశాన్ని తంబపన్నీ అని పిలిచేవారు. దీన్నే రామాయణంలో లంక అని పేర్కొన్నారు. తమిళులు ఈలం అని పిలిచేవారు. ఇలా ఎన్ని పేర్లు ఉన్నప్పటికీ క్రీ.శ.993 తర్వాత కోలా వంశస్థుల పాలనలో ముమ్మడి కోలమండలంగా ప్రాచుర్యం పొందింది. గ్రీక్ భౌగోళిక శాస్త్రవేత్తలు టాప్రోబానా అని.. పర్షియన్లు, అరబ్‌లు సారాందాబ్ అని పిలిచేవారు. అయితే 1505లో పోర్చుగీస్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం వాళ్లు సీలోన్ అని పేరు పెట్టారు. ఆ తర్వాత బ్రిటీషర్స్ కూడా అదే పేరును కంటిన్యూ చేశారు. ఆంగ్లేయుల ఆధిపత్యం నుంచి బయటపడిన తర్వాత 1972లో సీలోన్ అనే పేరును శ్రీలంకగా మార్చుకున్నారు.


**మయన్మార్‌జి**

మన దేశానికి పక్కనే ఉన్న మయన్మార్‌ను గతంలో బర్మా అని పిలిచేవారు. ఇక్కడి బర్మన్ ప్రజలు మాట్లాడే భాషను బర్మీస్/మైన్మ/బామ అని అంటారు. దీంతో ఆ దేశాన్ని బర్మా అని పిలిచేవారు. అయితే ప్రజాస్వామ్య పాలనను అణిచివేసిన అనంతరం ఒక ఏడాది తర్వాత అంటే.. 1989లో మిలటరీ లీడర్లు హఠాత్తుగా బర్మా పేరును మయన్మార్‌గా మార్చేశారు.

**చెకియాజి**

చెకియా కంటే చెక్ రిపబ్లిక్ అంటేనే చాలామందికి తెలుసు. ఈ దేశాన్ని మొదట్లో బోహెమియా అని పిలిచేవారు. ఈ దేశానికి అప్పట్లో స్లావిక్ తెగ నాయకుడు చెక్ వచ్చి స్థిరపడ్డారు. ఈ తెగ వాళ్లు మాట్లాడే భాషను కూడా చెక్ అనే పిలిచేవారు. అయితే 1918లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

# అనంత వ్రతం.. అద్భుత ఫలప్రదం



అనంతుడిపై అత్యంత సుందరంగా పవళించి.. అనంత విశ్వాలనూ కాపుకాసే దేవుడు అనంత పద్మనాభుడు. స్వామి రూపంలో స్థితి మాత్రమే గోచరించదు. సృష్టికర్తతోపాటు, లయకారుడి తత్వాలూ స్వామి చిత్తరువులో దర్శనమిస్తాయి. అంటే సృష్టి, స్థితి, లయ తత్వాలకు ప్రతిబింబం స్వామి. పన్నగ శయనుడికి కావేరీ తీరం అచ్చొచ్చిందేమో! ఈ నదీమతల్లి తటిపై ఆది (శ్రీరంగపట్నం), మధ్య (శివసముద్రం), అంత్య (శ్రీరంగం) రంగాల్లో కొలువుదీరి భక్తుల హృదయాంతరంగాల్లో నయన మనోహరుడిగా పేరొందాడు.కావేటి రంగడు మన తెలుగు రాష్ట్రాల్లో రంగనాథుడిగా పలు ఆధ్యాత్మిక కేంద్రాల్లో వెలిసి నిత్యపూజలు అందుకుంటున్నాడు. ఆ స్వామి సేవలో తరించే అవకాశం కల్పిస్తుంది 'అనంత పద్మనాభ వ్రతం'. భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. కష్టాలు తీరిపోవాలని, కోరికలు నెరవేరాలని ఈ వ్రతం నిర్వహిస్తారు. అరణ్యవాసంలో ఉన్న పాండవులు.. శ్రీకృష్ణుని సలహా మేరకు అనంత పద్మనాభ వ్రతం చేశారని పురాణ కథనం. ఆధ్యాత్మిక సాధనకు, ధర్మకామ్య సిద్ధికి అనంత వ్రతం ఉత్తమ సాధనంగా చెబుతారు.పద్మనాభుడి అర్చనలో మహావిష్ణువు పానుపు అయిన అనంతుడిని ఆరాధిస్తారు. వ్రతం విధివిధానాలు భవిష్యోత్తర పురాణంలో వివరించారు. పిండితోగానీ, దర్భలతోగానీ ఏడు పడగల సర్పాన్ని తయారుచేసి అష్టదళ పద్మమంటపంపై గానీ, కలశంపై గానీ అనంతస్వామిని ప్రతిష్ఠించి షోడశోపచార పూజలు నిర్వర్తిస్తారు. కలశంలో పవిత్ర జలాలలో యమునా నదిని ఆవాహన చేసి వ్రతం కొనసాగిస్తారు. పూజలో భాగంగా 14 ముడులు కలిగిన ఎర్రని తోరాలను స్వామి దగ్గర ఉంచుతారు. తోరాలలోని 14 ముడులు ఒక్కో దేవతకు సంకేతంగా చెబుతారు.దిక్పాలకులు, రవి, వరుణుడు, అగ్ని, ఇంద్రుడు, ఉపేంద్రుడు, యముడు, బ్రహ్మ, చంద్రుడు, జీవుడు, శివుడు, వాయువు, అశ్విని దేవతల సాక్షిగా వ్రతాన్ని ఆచరిస్తున్నామని ఈ ముడుల ద్వారా తెలియజేస్తారు. వ్రత పరిసమాప్తి తర్వాత వాటిని దంపతులు తమ చేతులకు ధరిస్తారు. ఈ వ్రతాన్ని పాలీ చతుర్దశి వ్రతం అనీ, కదళీ వ్రతం అనీ పిలుస్తారు. ఒకసారి వ్రత దీక్షను స్వీకరించిన దంపతులు ఏటా తప్పకుండా ఆచరించాల్సి ఉంటుంది. కుదరని పక్షంలో ఎవరైనా వ్రతంలో ఉంచిన తోరాలనైనా తప్పనిసరిగా ధరించాలని పెద్దలు చెబుతారు. పౌర్ణమితో కూడుకున్న చతుర్దశి అయితే అనంత వ్రతానికి మరింత శ్రేష్ఠమని పెద్దల మాట.

# డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం ఎలాన్ మస్క్ షాకింగ్ కామెంట్స్



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై హత్యాయత్నం ఘటనపై స్పందించిన ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లపై హత్యాయత్నం ఎందుకు జరగడం లేదని ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. అయితే ఆదివారం ట్రంప్ గోల్ఫ్ ఆడుతున్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ వెలుపల కాల్పులు జరగడంతో రెండో హత్యాయత్నంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఎఫ్‌బీఐ పేర్కొంది. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్, పలు ఏజెన్సీలు ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిపాయి.డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన ఘోరమైన దాడి తర్వాత ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆశ్చర్యకరమైన రియాక్షన్ ఇచ్చారు. డొనాల్డ్ ట్రంప్‌పై పదే పదే దాడి జరుగుతుండగా, కమలా హారిస్, జో బిడెన్‌పై దాడి చేయడానికి ఎవరూ ప్రయత్నించడం లేదని మస్క్ అన్నారు. మస్క్ ఈ వ్యాఖ్యపై వివాదం రేగుతోంది. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా ఉన్నారని అనేక కామెంట్లు వస్తున్నాయి. ట్రంప్ విషయంలో మస్క్ తరచుగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారని అంటున్నారు. మస్క్ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. దీనిపై పలువురు ట్రంప్ మద్దతుదారులు ఆయనకు అనుకూలంగా పోస్టలు చేస్తుండగా, మరికొంత మంది మాత్రం విమర్శిస్తున్నారు.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్, ట్రంప్ బయలుదేరే ప్రాంతానికి చాలా దగ్గరగా పొదల్లో అధికారులు 47 రైఫిల్‌ను కూడా కనుగొన్నారని చెప్పారు. ఆ తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ గోల్ఫ్ కోర్స్‌లో కాల్పులు జరిగాయి. అక్కడి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారం పొదల్లో %ాఖ%-47 కనుగొనబడిందని పేర్కొన్నారు. పెన్సిల్వేనియాలో ఎన్నికల ర్యాలీలో కాల్పులు జరిపిన రెండు నెలల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ హత్యాయత్నం జరిగింది. అప్పుడు ట్రంప్ కుడి చెవికి స్వల్ప గాయమైంది. దాడి చేసిన వ్యక్తిని భద్రతా సిబ్బంది వెంటనే కాల్చిచంపారు.

**రియాక్షన్స్‌జి**

అయితే ఇప్పుడు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అనుమానిత దాడి చేసిన వ్యక్తిని ర్యాన్ రూత్‌గా గుర్తించారు. షూటింగ్ తర్వాత ర్యాన్ రూత్ పొదల్లో దాక్కున్నాడు. అయితే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరపడంతో అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం అనుమానిత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, డెమొక్రాటిక్ ప్రత్యర్థి వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ కూడా స్పందించారు. ఇద్దరికీ ఈ అంశం గురించి వివరించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ఆ క్రమంలో మన దేశంలో ఎలాంటి రాజకీయ హింస లేదా హింసకు ఆస్కారం లేదని పేర్కొన్నారు. ట్రంప్ క్షేమంగా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# డొనాల్డ్ ట్రంప్‌పై మళ్లీ కాల్పులు ఆయన స్పందన ఇదే



అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై ఇటీవల ఫిలిడెల్ఫియాలో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనను మరచిపోకముందే మరో హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. ఫ్లోరిడాలోని వెస్ట్ ఫామ్ బీచ్ ప్రాంతంలో ఉన్న ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్ సమీపంలో కాల్పుల ఘటన సంచలనం సృష్టించింది.

**ఘటనపైజి**

ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలు) ఈ కాల్పులు జరిగినట్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ విభాగం తెలిపింది. అయితే, ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకొనే ఈ కాల్పులు జరిగాయా.. లేదా.. అన్నదానిపై స్పష్టత లేదని పేర్కొంది. మరోవైపు ట్రంప్ ప్రచార బృందం కూడా కాల్పుల ఘటనపై ప్రకటన చేసింది. "ట్రంప్ సురక్షితంగానే ఉన్నారు. ఇంతకుమించి ఇప్పుడేం చెప్పలేం" అని ప్రచారం బృందం అధికారిక ప్రతినిధి స్టీవెన్ వెల్లడించారు.ఈ ఘటనపై స్పందించిన ట్రంప్ తాను క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. తన చుట్టూ తుపాకీ శబ్దాలు వినిపించాయన్నారు. కానీ ఎన్నికల ప్రచారం నుంచి తనను ఎవరూ ఆపలేరని అన్నారు. ఎప్పటికీ లొంగిపోనని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే జులైలో జరిగిన కాల్పుల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ జరగడం చర్చనీయాంశంగా మారింది. గోల్ఫ్ క్లబ్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అతని పేరు ర్యాన్ వెస్లీ రోత్ అని, ఘటనా స్థలంలో పొదల్లో ఏకే 47 దొరికిందన్నారు. అదే సమయంలో సీక్రెట్ సర్వీస్ కూడా ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించింది.ఈ కేసుకు సంబంధించిన సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో పేలిన బుల్లెట్లు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ కోర్స్‌లో సీక్రెట్ సర్వీస్ అనుమానాస్పద వ్యక్తిని గుర్తించినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దీని తర్వాత ఏజెంట్లు అక్కడి తుపాకీ బారెల్‌ను పోలి ఉండటం చూసి, వారు కాల్పులు జరిపారు.


**హింసకు తావు లేద**

అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి కమలా హారిస్ కూడా ఈ ఘటనను ఖండించారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఉన్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ దగ్గర కాల్పులు జరిగినట్లు నాకు సమాచారం అందిందని ఆమె అన్నారు."హింసకు అమెరికాలో చోటు లేదు. ట్రంప్ సురక్షితంగా ఉన్నారని తెలిసి సంతోషంగా ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లకు తెలియజేశామని వైట్‌హౌస్ తెలిపింది.


**ట్రంప్ టార్గెట్**

అంతకుముందు జులై 14న పెన్సిల్వేనియాలో ట్రంప్ ర్యాలీ సందర్భంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. దాడి చేసిన వ్యక్తిని 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తించారు. అతను దాడి జరిగిన కొద్దిసేపటికే సీక్రెట్ సర్వీస్ స్నిపర్‌లచే చంపబడ్డాడు. దాడి నుంచి ట్రంప్ తృటిలో తప్పించుకోగా, చెవికి బుల్లెట్ గాయం తగిలింది.

# మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా



కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు 'గ్లోమెరులార్' వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే 'గ్లోమెరులార్స్' అంటారు. వాడుక భాషలో 'ఫిల్టర్స్' అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైనప్పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సిండ్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో



వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్ 1.2 ఎంజీ ఉండాలి. అలా కాకుండా 1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

**2.** మెంరబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

**3.** ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

**4.** ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

**5.** అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.

**6.** ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

**అందుబాటులోని చికిత్సలు..**

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం. పరిస్థితి అంతవరకు రాకుండా జాగ్రత్త పడాలి.



# ఆత్మకథ లో బిజీగా ఉన్న సూపర్ స్టార్!

సూపర్ స్టార్ రజనీకాంత్ జీవితం తెరచిన పుస్తకం లాంటింది. కాలం మాత్రమే తనని నటుడిని.. సూపర్ స్టార్ చేసిందని రజనీకాంత్ బలంగా నమ్ముతారు. కండెక్టర్ టూ సూపర్ స్టార్ రజనీ జీవితం అందరికీ తెలిసిందే. రజనీ కన్నడిగి అయినా తమిళనాడు తన సొంత రాష్ట్రంగా మారిపోయింది. తనని సూపర్ స్టార్ గా మార్చింది తమిళ ప్రేక్షకులే. అక్కడ నుంచి ఆయనే పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అక్కడ నుంచి గ్లోబల్ స్టార్ గా ఎదిగారు. ఓ నటుడిగా ఇలా ఎదగడం అన్నది రజనీకి మాత్రమే సాధ్యమైంది.ఆయన నట జీవితాన్ని పక్కన బెడితే? రజనీ వ్యక్తిగతం జీవితంలో ఎంతో ఎమోషన్ తోనూ ముడిపడి ఉంది. ఆయనలో ఆధ్యాత్మక చింతనకు కారణం ఒకప్పటి జీవితం. కండెక్టర్ గా ఉన్న సమయంలో ఆయన రోజు మద్యం సేవించేవారు. మాంసం తినేవారు. ఈ రెండు లేకుండా రజనీకి రోజు గడిచేది కాదు. ఇంకా ఇలాంటి ఎన్నో విషయాలు రజనీ జీవితంలో ఉన్నాయి. తాజాగా రజనీకాంత్ తన ఆత్మకథను రాసే పనిలో ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని దర్శకుడు లోకేష్ కనగరాజ్ రివీల్ చేసారు.ప్రపంచానికి తెలియని ఎన్నో విషయాలు వ్యక్తిగతంగా రజనీకాంత్ తనతో పంచుకున్నట్లు లోకేష్ గుర్తు చేసుకున్నాడు. %-%కూలీ' సినిమా సెట్స్ లో ఖాళీగా ఉన్న సమయంలో ఆత్మ కథ రాసే పనిలోనే ఉండేవారు. రజనీకాంత్ జీవితం ఏదశలో ఎలా ఉండేది? అని తరుచూ అడిగే వాడిని. ఎన్నో విషయాలు పంచు కున్నారు. 42వ ఏట గురించి.. ఆ తర్వాత సంవత్సరాల్లో జరిగిన కొన్ని సంఘటనల గురించి చెప్పారు. ఈ విషయాలు ఇప్పటి వరకూ ఎవరికీ చెప్పలేదాయన. ఆ కథలు నన్నెంతగానో కదిలించాయి.రజనీకాంత్ ప్రయాణం పోరాటాలు చాలా మందికి కనెక్ట్ అవుతాయి. ఆయన జీవితంలో ఎన్నో అవరో ధాలు..అడ్డంకులు దాటుకుని వచ్చారు. అవి ఏంటో? తెలిస్తే చాలా మందిలో స్పూర్తిని నింపుతాయి%-% అన్నారు. మరి రజనీ ఆత్మకథ పుస్తక రూపంలో ఎప్పుడు వెలువడుతుందో చూడాలి. అలాగే దీన్ని ఓ డాక్యుమెంటరీగానూ తీసే అవకాశం ఉంది.

## ఐశ్వర్య మీనన్..
# హీటెక్కించే లుక్స్ తో స్టన్నింగ్ స్టిల్స్!



గ్లామర్ ప్రపంచంలో తనదైన స్థానం ఏర్పర్చుకుంటున్న నటి ఐశ్వర్య మీనన్ మళ్లీ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. తాజాగా ఆమె నీయాన్ పింక్ లెహంగాలో చేసిన ఫోటోషూట్ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. బ్రైట్ కలర్ లెహంగా, ఫ్లోరల్ వర్క్‌తో ఉన్న బ్లౌజ్, జ్యువెలరీ అన్నీ కలిసినప్పుడు ఐశ్వర్య అందం మరింత మెరిసిపోయింది. తన నడుము, గ్లామర్ యాంగిల్స్‌ను బోల్డ్‌గా ఎలివేట్ చేసిన ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఐశ్వర్య ఫ్యాషన్ సెలెక్షన్ ఈసారి మరింత స్టైలిష్‌గా నిలిచింది. లైటింగ్, పౌజింగ్, మేకప్ అన్నీ కలిసే ఆమె లుక్‌కు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. కుర్చీలో నిదానంగా కూర్చున్న స్టిల్స్‌లో ఆమె క్యూట్ హావభావాలతో ఆకట్టుకోగా, బయట తీసిన ఫోటోలలో ఆమె కొంటె లుక్స్ తో మరింత అందంగా కనిపించింది.తన ఫోటోషూట్స్‌తో పాటు సినిమాల్లోనూ మంచి గుర్తింపు సంపాదించుకున్న ఐశ్వర్య, కెరీర్ విషయంలో అడుగడుగునా మెరుగైపోతుంది. తమిళంలో 'హిప్పీ', 'తామిళ్ ప్కెలట్', మలయాళంలో 'మన్‌త్రీ', 'బజూక' వంటి చిత్రాలతో పాపులర్ అయ్యింది. తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'స్పై' మూవీ ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై మిశ్రమ స్పందన పొందినప్పటికీ, ఐశ్వర్యకి నటిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది.ప్రస్తుతం ఆమెకు తెలుగు, తమిళ భాషల్లో మంచి ఆఫర్స్ వస్తున్నాయి. బోల్డ్ లుక్స్, గ్లామర్ ప్రెజెంట్ చేయగల సామర్థ్యం ఉన్న నటి అయిన ఐశ్వర్య, ప్రస్తుతం కంటెంట్ బేస్డ్ పాత్రలవైపు అడుగులు వేస్తోందని టాక్. ఇటీవలి ఫోటోషూట్ చూస్తే ఆమె కొత్తగా ఒక ట్రెండ్ సెట్ చేయబోతుందనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి స్టైలిష్ ప్రెజెన్స్‌తో పాటు నటనలో తనదైన ముద్ర వేసే ఐశ్వర్య మీనన్, త్వరలోనే తెలుగులో ఒక మిడ్‌రేంజ్ హీరో సరసన నటించే అవకాశం ఉందని సమాచారం.

# వీరమల్లు-2.. సాధ్యమేనా?



సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిన్ననే ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది 'హరిహర వీరమల్లు'. కానీ సినిమాకు టాక్ అంత గొప్పగా లేదు. ప్రథమార్ధం వరకు బాగానే అనిపించినా.. తర్వాత సినిమా అంచనాలకు తగ్గట్లు సాగలేదు. సినిమా చివరికి వచ్చేసరికి ప్రేక్షకులను నిరుత్సాహం ఆవహించేసింది. ఏ సినిమాకైనా ప్రథమార్ధం అటు ఇటుగా ఉన్నా.. ద్వితీయార్ధం, ముఖ్యంగా ముగింపు బాగుండడం ఎంతో అవసరం. అప్పుడే ప్రేక్షకులకు మంచి అనుభూతి కలుగుతుంది.సినిమా మీద సానుకూల అభిప్రాయం కలుగుతుంది.కానీ ఈ సినిమా విషయంలో అది జరగలేదు. అందుకే ఎక్కువగా నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. క్లైమాక్స్‌లో ఏదో ఊహించుకుంటే అదంతా పక్కన పెట్టి తుపాను నేపథ్యంలో ఏదో యానిమేషన్ వీడియో చేసినట్లు లాగించేశారు. పతాక సన్నివేశాల్లో ఏం కోరుకున్నామో అదంతా 'హరిహర వీరమల్లు' పార్ట్-2 'యుద్ధభూమిలో చూసుకోమని సెలవిచ్చాడు దర్శకుడు జ్యోతికృష్ణ.ఐతే ప్రస్తుత పరిస్థితుల్లో అసలు 'వీరమల్లు-2' సాధ్యమవుతుందా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ఎప్పుడైనా సరే.. హిట్ సినిమాలకే సీక్వెల్స్ తయారవుతాయి. రిలీజ్‌కు ముందు, రిలీజ్ టైంలో సీక్వెల్ గురించి ఎంత ఊరించినా.. అంతిమంగా ఫలితాన్ని బట్టే రెండో భాగం తీయగలుగుతారు. తొలి భాగానికి సంతృప్తికర ఫలితం రానపుడు సీక్వెల్ తీయడానికి అడుగు ముందుకు పడదు.ఐతే నిన్నటి ప్రెస్ మీట్లో ఇటు దర్శకుడు జ్యోతికృష్ణ, అటు హీరో పవన్ కళ్యాణ్ 'వీరమల్లు-2' గురించి ప్రస్తావించారు. రెండో భాగానికి సంబంధించి 25-30 శాతం చిత్రీకరణ కూడా పూర్తయినట్లు స్వయంగా పవనే వెల్లడించాడు. ఐతే సీక్వెల్ తీయడం ప్రధానంగా పవన్ చేతుల్లోనే ఉంది. 'వీరమల్లు' పూర్తి చేయడానికి ఆయనెంత ఇబ్బంది పడ్డారో తెలుసు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను ముగించి, ఇక సినిమాలకు స్వస్తి చెప్పే ఆలోచనతో ఉన్నట్లు ఇప్పటిదాకా పవన్ సంకేతాలిస్తూ వచ్చాడు.అలాంటపుడు వీరమల్లు-2 కోసం ఆయన డేట్లు ఇస్తాడా అన్నది ప్రశ్న. దాని మీద రత్నం డబ్బులు పెట్టడానికి సిద్ధమా అన్నది మరో ప్రశ్న. అన్నింటికీ మించి 'వీరమల్లు' అంతిమంగా మంచి ఫలితం అందుకుంటుందా అనే కృశ్చనూ ఉంది. అన్నీ కుదిరి నిజంగా 'వీరమల్లు-2' సాధ్యమవుతుందా అన్నది సందేహమే.

# బచ్చన్ పాప కోరిక ఈసారైనా తీరుతుందా?



ఎవరైనా సరే ఓ కొత్త పరిశ్రమలోకి అడుగుపెడుతున్నప్పుడు మొదటి సినిమా ఫలితం వారి కెరీర్ పై చాలా ప్రభావం చూపిస్తుంది. అది హీరోకైనా, హీరోయిన్‌కైనా. హీరోయిన్ల విషయంలో అది మరీ ఎక్కువ. ఒకవేళ మొదటి సినిమానే హిట్ అయితే ఆ తర్వాత వరుస ఛాన్సులు తలుపు తడతాయి. ఫ్లాపైతే అవకాశాల కోసం మళ్లీ చాలానే కష్టపడాల్సి వస్తుంది.కానీ భాగ్య శ్రీ బోర్సేకి అదృష్టం కొద్దీ అవకాశాలైతే బాగానే వస్తున్నాయి. అమ్మడు నటించిన మొదటి తెలుగు సినిమా మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయినప్పటికీ భాగ్యశ్రీకి తెలుగులో అవకాశాలొచ్చాయి. దానికి కారణం అమ్మడు మిస్టర్ బచ్చన్ ప్రమోషన్స్ లో చేసిన రచ్చతో పాటూ అమ్మడి అందం కూడా. మిస్టర్ బచ్చన్ సినిమా రిలీజ్ కు ముందే భాగ్య శ్రీ టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయిపోయింది.అమ్మడి అందం, ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొనడం ఇవన్నీ అందరినీ ఇంప్రెస్ చేశాయి. మొదటి సినిమాతోనే హిట్ కొట్టి టాలీవుడ్ లో పాగా వేద్దామని అమ్మడు ఎంతో ట్రై చేసింది కానీ మిస్టర్ బచ్చన్ ఆఖరికి డిజాస్టర్ గా మిగిలింది. ఆ సినిమా కోసం భాగ్యశ్రీ ఎంత కష్టపడినా అదంతా వృధానే అయింది. ఇక ఇప్పుడు భాగ్యశ్రీ నుంచి రెండో సినిమా రాబోతుంది. అదే కింగ్‌డమ్. విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా జులై 31న రిలీజ్ అవుతోంది.ఈ సినిమాపై భాగ్యశ్రీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇంకా చెప్పాలంటే కింగ్‌డమ్ హిట్ ఆమె కెరీర్ కు చాలా ముఖ్యమైనది. మిస్టర్ బచ్చన్ తో పోల్చుకుంటే కింగ్‌డమ్ పెద్ద సినిమా కూడా. ఈ సినిమాలో భాగ్యశ్రీ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. అందులో భాగంగానే మేకర్స్ ఆమె క్యారెక్టర్ ను పెద్దగా రివీల్ చేయలేదని తెలుస్తోంది. మరి కింగ్‌డమ్ అయినా భాగ్యశ్రీకి కోరుకున్న విజయాన్ని అందిస్తుందేమో చూడాలి. కింగ్‌డమ్ హిట్టైతే భాగ్యశ్రీకి వరుస అవకాశాలతో పాటూ స్టార్ హీరోయిన్ స్టేటస్ కూడా వచ్చే అవకాశముంది. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే హీరో రామ్ పోతినేని సరసన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి డైరెక్టర్ మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే.

# డాన్ -3కి ఇన్ని అడ్డంకులున్నాయా?

రణవీర్ సింగ్ కథానాయకుడిగా పర్హాన్ అక్తర్ దర్శకత్వంలో డాన్ 3 కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలి సిందే. ఇంత కాలం ప్రాజెక్ట్ పట్టాలెక్కకపోవడానికి కారణంగా కియారా అద్వాణీ పేరు తెరపైకి వచ్చింది. కానీ ఆమె ప్రసవించడంతో లైన్ క్లియర్ అయింది. దీంతో డిసెంబర్ లేదా? జనవరి లో రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని...అటుపై మరో రెండు నెలలకు కియారా షూట్ లో జాయిన్ అవుతుందని అంతా భావించారు. ఇంతవరకూ కియారా నుంచి లైన్ క్లియర్ గానే ఉంది.కానీ అసలు సంగతేంటి? అంటే ఇంకా రణవీర్ సింగ్ నటిస్తోన్న దురంధర్ షూటింగ్ పూర్తి కాలేదన్న విషయం తెర మీదకు వచ్చింది. దురంధర్ షూటింగ్ పూర్తయిందని...డిసెంబర్ లో రిలీజ్ చేయడమే ఆలస్యమని ఇప్పటివరకూ ప్రచారం సాగింది. కానీ దురంధర్ ఇంకా 10-15 రోజుల షూటింగ్ పెండింగ్ ఉందిట. ఆగస్టు..సెప్టెంబర్ కల్లా ఆ పెండింగ్ షూటింగ్ పూర్తిచేస్తారని సమాచారం. ఈ వర్కింగ్ డేస్ మాత్రమే కాకుండా అదనంగా రణవీర్ సింగ్ నుంచి ఇంకొన్ని కాల్షీట్లు తీసుకోవాల్సి ఉందిట.రణవీర్ సన్నివేశాలకు సంబంధించి రీషూట్ నిర్వహించాల్సి ఉందిట. ఇది తొలి విడత ఎడిట్ వెర్షన్ తర్వాత క్లారిటీ వస్తుందని సమాచారం.



దురంధర్ ఇప్పటికే డిసెంబర్ లో రిలీజ్ చేస్తున్నట్లు ప్రక టించారు. ఆ తేదీకి ఎలాగూ రిలీజ్ అవుతుంది. అయితే రణవీర్ కు డాన్ 3 పాటు మరో కమిట్ మెంట్ కూడా పూర్తి చేయాల్సి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ జోంబీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని జై మొహతా దర్శకత్వంలో చేయాల్సి ఉందిట. ఈ చిత్రాన్ని 2026 మిడ్ లో ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారుట.అంటే అప్పటికి డాన్ 3 షూట్ నుంచి రణవీర్ రిలీవ్ అవ్వాలి. ఇది భారీ కాన్వాస్ పై ప్లాన్ చేస్తోన్న చిత్రం. ఇందులో సీజీ , విజువల్ ఎఫెక్ట్స్ కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. వాటి కోసమే నెలలు సమయం పడు తుందిట. ఒకవేళ రణవీర్ డాన్ 3 నుంచి రిలీవ్ అవ్వలేకపోతే గనుక ఆ ప్రభావం తదుపరి సినిమాపై పడుతుంది. ప్రస్తుతం పర్హాన్ అక్తర్ ఈ విషయాలన్నింటిని పక్కనబెట్టి 120 బహదూర్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.